RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 15 జూలై 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:40



ప్రజాబలం

15 జూలై 2025 మంగళవారం

# సామాజిక సేవలకు ప్రతిరూపం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తురాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు.దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు. భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారు.1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు. ఆమెను భారతదేశంలో సోషల్ సర్వీస్ మదర్ గా పిలిచేవారు. అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేశారు. ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించ బడింది. హైదరాబాద్ లో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇప్పటికీ పనిచేసే ఆసంస్థ పేరుతోనే ఆవీధిని పిలుస్తారు. అక్కడ వితంతువులకు,అనాధ స్త్రీలకు చదువు చెప్పించడం, రకరకాల పనులలో శిక్షణ ఇప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లుగా తయారు చేసేవారు. రాష్ట్ర మంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు, వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్నికూడా స్థాపించారు. నర్సింగ్ కాలేజీ లను స్థాపించారు. ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి సంపాదకత్వం వహించారు. 1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయ్ తో జరిగింది. అది ద్వితీయ, అంతర్రాష్ట్ర, ఆదర్శ వివాహం అయినందున దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లి పత్రంపై నెహ్రూ, ఆచార్య కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు. దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం బహు అరుదు. 1971లో సాక్షారతా భవన్ ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, 1971 – నెహ్రూ లిటరసీ అవార్డు (వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా), యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందారు. అసమాన ప్రజ్ఞా పాటవాతో చిర కాలం గుర్తుండే కార్యక్రమాలకు పురుడు పోసిన దుర్గాబాయ్ 1981 మే 9వ తేదీన హైదరాబాదులో మరణించారు.

# GHMC పిఆర్ఓ గా దశరథం బాధ్యతల స్వీకరణ





GHMC పిఆర్ఓ గా మామిండ్ల దశరథం సోమవారం బాధ్యతలు స్వీకరించారు.అంతకుముందు ఆయన %+ఎవీజ% కమిషనర్ ఆర్ వి కర్ణణ్ ను GHMC మహమ్మద్ ముర్తుజా తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.సమాచార,పౌర సంబంధాల శాఖ హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మామిండ్ల దశరథం ను ఇటీవలే GHMC పిఆర్ఓ గా డిప్యూటేషన్ పై నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి గా, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ పిఆర్ఓ గా , GHMC ( గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ) పిఆర్ఓ గా విధులు నిర్వర్తించారు.

# మేము ఢిల్లీ రావడానికి సిద్ధంగా ఉన్నాం

మొదటి పేజీ తరువాయి

దురాలోచన ఉన్న బుద్ధులు మారాలని అమ్మవారిని వేడుకుంటూ 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు కావాలని కోరుకుంటున్న

బండి సంజయ్,ఈటెల రాజేందర్,ధర్మపురి అరవింద్, ఆర్ కృష్ణయ్య,లక్ష్మణ్ మీరు బీసీ బిడ్డలు బీసీ లకు అన్యాయం చేయకుండా చూడండి

కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడకండి.. ఫ్యూడలిస్ట్ సిద్ధాంతాలతో అడ్డుపడకండి..

తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి ప్రధాన మంత్రి గారికి కలవడానికి సిద్ధంగా ఉన్నాం

మేము అభ్యర్థిస్తున్నాం రాష్ట్రపతి గారిని మీరు రిజర్వేషన్ క్యాటగిరి తల్లి..

గవర్నర్ గారు పంపిన చట్టాన్ని ఆమోదించండి తల్లి అని ప్రార్థిస్తున్నా

రాజకీయాలు వద్దు .. ఎంపెరికల్ డేటా సమాచారం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని ఈడబ్ల్యూఎస్ విషయంలో కోర్టులు తీర్పులు ఉన్నాయి

ఈడబ్ల్యూఎస్ కోసం మీరు 50 శాతం కోటా ఎత్తేసినప్పుడు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కోటా ఎందుకు ఎత్తేయారు..

ఏ రాజకీయ పార్టీ బీసీ లకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుపడుతున్నారో అందుకు గమనించడం లేదా రెండు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాం.. అది మా బలహీనత కాదు అభ్యర్థన..

మహిళా కాబట్టి ఆ విషయంలో స్పందిస్తున్న..

మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి అపారమైన గౌరవం ఉంది.. మహిళల పట్ల అలా మాట్లాడడం సరైంది కాదు.. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య వాదులు ఖండిస్తున్నారు..

దాడులు చేయడం సరైంది కాదు.. మహిళా పట్ల అలా మాట్లాడడం సరైంది కాదు

మేము దాడులు చేయడం లేదు.. మా బీసీ రిజర్వేషన్ల పై విజ్ఞప్తి చేస్తున్నాం అభ్యర్థిస్తున్నాం

మా 42 శాతం రిజర్వేషన్ల కోసం ఎవరు అడ్డంపడవద్దు అని విజ్ఞప్తి చేస్తున్న.. బలహీన వర్గాల ఎవరు చూస్తూ ఊరుకోరు..

# ప్రజా ప్రభుత్వంలో కళాకారులకు ప్రాధాన్యం

## టూరిజం, సాంస్కృతిక సలహా మండలి అంతడుపులకు అపూర్వ స్వాగతం









**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 14:** ప్రజా ప్రభుత్వ పాలనలో కళాకారులకు ప్రాధాన్యం దక్కిందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యుడు అంతడుపుల నాగరాజు అన్నారు. సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యుడు గా నియమితులైన సందర్భంగా సోమవారం తొలిసారి మందమర్రి కి విచ్చేసిన అంతడుపుల నాగరాజుకు ఒర్రెగడ్డ పాఠశాల 1990–91 బ్యాచ్ పూర్వ వి ద్యార్థులు, పాఠశాల పూర్వ విద్యార్థులు కళాకారులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని ఇందారం ఖని నుండి ర్యాలీగా బయలుదేరి మందమర్రి పాతబస్టాండ్ కు చేరుకున్న నాగరాజు పెద్ద సంఖ్యలో చేరుకున్న పూర్వ విద్యార్థులు, ఆయన అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆచార్య జయశంకర్ విగ్రహానికి నాగరాజు నివాళులు అర్పించారు. ద్వి చక్ర వాహనాలతో పెద్ద సంఖ్యలో ర్యాలీ గా బయలుదేరి మార్కెట్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక మంజునాథ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశం కళాకారులు, పూర్వ విధ్యార్థులు, అభిమానులు గజ మాలతో నాగరాజును ఘనంగా సత్కరించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో అనేక మంది కళాకారులు, ఉద్యమకారులు తమ జీవితాన్ని త్యాగం చేసి రాష్ట్ర సాధన కోసం ఎనలేని కృషి చేశారని, రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర చిరస్మర నీయమని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాన్ని విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వారిని గుర్తించి ప్రత్యేక గుర్తింపు అందించి అక్కున చేర్చుకుంటుందని అన్నారు. పదవి ఏదైనా ఇన్నేళ్ల నాశ్రమకు దక్కిన గౌరవమని అన్నారు. నటరాజ్ కళా నిలయం నుండి మొదలైన నా కళా ప్రస్థానం లో ఎందరో కళాకారులు సన్నిహితులు నా వెన్నంటి నడచి ప్రోత్సహించారని అన్నారు.ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ సలహా సభ్యుడిగా నియమించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒర్రెగడ్డ పాఠశాల పూర్వ విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

# రామోజీ ఫిల్మ్‌సిటీ తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా: సీఎం రేవంత్‌రెడ్డి



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** జులై 14రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం–పార్ట్ 1' చిత్రీకరణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఆకాష్ సాగర్ చోప్రా నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ ప్రాజెక్టును క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది.

ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్, రామోజీ ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరి పాల్గొన్నారు.

హాలీవుడ్ సినిమాలు కూడా రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. రామోజీ ఫిల్మ్ సీటీ దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో అని ప్రశంసల వర్షం కురిపించిన సీఎం, ఇక్కడ హాలీవుడ్ సినిమాలు కూడా చిత్రీకరించే రోజు త్వరలోనే వస్తుందని ఆకాంక్షించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ స్ఫూర్తితోనే సినీ పరిశ్రమ అభివృద్ధికి పలు రకాల ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీ తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా

యూనివర్సల్ స్టూడియోకు ఇది సమానం అని అన్నారు మాట్లాడుతూ తాను యూనివర్సల్ స్టూడియో చూడలేదని, రామోజీ ఫిల్మ్‌సిటీనే చూసినట్లు యూనివర్సల్ స్టూడియోకు ఇది సమానంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో హాలీవుడ్ చిత్రాలు కూడా ఇక్కడ నిర్మిస్తారని, శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నట్లు తెలిపారు. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైందన్న సీఎం, కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించిందని చెప్పారు. మన దేశ ఆధ్యాత్మిక జీవనంలో రామాయణ, భారత, భాగవతాలు ముప్పేట అల్లిక అని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆధ్యాత్మిక గురువు వ్యాఖ్యానించారు.

"ప్రపంచానికే ఆదర్శంగా తీయబోయే శ్రీమద్భాగవతం పార్ట్?-1 చిత్రం రామోజీ ఫిల్మ్?సిటీ ప్రాంగణంలో షూటింగ్? జరుపుకోవడమనేది తెలంగాణకే గర్వకారణం. నేను యూనివర్సల్? స్టూడియో చూడలేదు కానీ రామోజీ ఫిల్మ్? సిటీ దానికేం మాత్రం తీసిపోదు. ఎలాంటి చిత్రాలైన చరిత్రకు సంబంధించినదైనా, ఆధ్యాత్మికతకు చెందినదైనా తీయాలంటే షూటింగులకు సరైన వేదిక రామోజీ ఫిల్మ్ సిటీ. త్వరలోనే ఇక్కడ హాలివుడ్ చిత్రాల షూటింగ్ కూడా జరుగుతుందని ఆకాంక్షిస్తున్నా. చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం. వన్ ట్రిలియన్ డాలర్ల లక్ష్యసాధనలో సినీరంగం కూడా ఉంది. రామోజీ ఫిల్మ్‌సిటీ స్ఫూర్తిగా తగిన ప్రణాళికలు రచిస్తున్నాం"అని అన్నారు

సోమవారం మధ్యాహ్నం బేగంపేట్? ఎయిర్?పోర్ట్ నుంచి రామోజీ ఫిల్మ్? సిటీకి ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి హెలికాప్టర్?లో చేరుకున్నారు. అనంతరం శ్రీమద్ భాగవతం షూటింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొని కొత్త రేషన్? కార్డుల పంపిణీ కోసం సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరికి బయలుదేరి వెళ్లారు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 15 జులై 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:40

# రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం

## తిరుమలగిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**సూర్యాపేట్ ప్రజాబలం ప్రతినిధి:** ఇందిరమ్మ రాజ్యం లో పేదలు సుభిక్షంగా ఉండాలని సన్నబియ్యం ఇచ్చాం..
రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం..
తుంగతుర్తి గడ్డ కు గొప్ప చరిత్ర ఉంది..
సాయుధ రైతాంగ పోరాటం చేసిన గడ్డ నల్గొండ,తుంగతుర్తి
నల్గొండ చరిత్ర నే తెలంగాణ చరిత్ర అంటే అతిశయోక్తి కాదు
నాగార్జున సాగర్,శ్రీశైలం ప్రాజెక్టు ,మూసీ ప్రాజెక్టు కట్టి నల్గొండ రైతులకు నీళ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ..
కేసీఆర్ ఉంటే గోదావరి జలాలు మూడు రోజులలో తీసుకు వస్తానని ఒకరు అంటున్నారు..
గ్లాస్ లో సోడా కాదు గోదావరి జలాలు తీసుకురావడానికి..
10 ఏళ్లు అధికారం లో ఉన్నపుడు ఎందుకు గోదావరి నీళ్లు తీసుకురాలేదు?
సొంత మండలానికి ఎంఆర్ ఓ ఆఫీస్ తీసుకురాని సన్నాసి మమల్ని అంటావా?
10 ఏళ్ళు అధికారం లో ఉన్న బీఆర్ ఎస్ వాళ్లకు రేషన్ కార్డు లు ఇవ్వాలన్న ఆలోచన ఎందుకు రాలేదు..
పేదలకు బుక్కెడు బువ్వ పెట్టాలన్న ఆలోచన రాలేదు..
మా ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నది..
బీ ఆర్ ఎస్ హయాం లో గ్రామాల్లో బెల్టుషాప్ లు ఉంటే మా ప్రభుత్వం లో సన్నబియ్యం కోసం జనం బారులు తీరుతున్నారు..
మా ప్రభుత్వం పైన కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు..
రైతులకు500 రూపాయల బోనస్, సన్నబియ్యం,రైతు భరోసా,రైతు రుణ మాఫీ లాంటి పథకాలు ఇందిరమ్మ రాజ్యం లోనే సాధ్యం..
25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేసి రుణ విముక్తి కల్పించాం..
రైతు భరోసా ఇవ్వమని బీఆర్ ఎస్ ప్రచారం చేసింది..
కానీ 9 రోజులలోనే 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసి వాళ్లలో సంతోషం నింపాం..
వ్యవసాయం దండుగ కాదు పండుగ చేశాం..
2.85 లక్షల ధ్యానం పండించి దేశం లోనే నెంబర్ 1 గా నిలిచాం..
రైతులు సంతోషంగా ఉంటేనే ఇందిరమ్మ ఆత్మ సంతోషం గా ఉంటుంది..సోనియమ్మ కల నెరవేరుతుంది..
కొత్త గా 5.6 లక్షల మంది కి రేషన్ కార్డులు మంజూరు చేశాం..
26 లక్షల మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులలో నమోదు చేశాం..
3.10 కోట్లమంది కి సన్నబియ్యం పంపిణీ చేశాం..
65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 2 చీరలు పంపిణీ చేయబోతున్నాం..
స్వయం సహాయక సంఘాల గ్రూప్ లకు 21 వేల కోట్ల రుణాలను బ్యాంకు ల ద్వారా అందిస్తున్నాం.,
ఆర్టీసీ బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం..ఇందుకోసం 6500 కోట్ల రూపాయల ఖర్చు చేశాం..
మహిళా సంఘాల లకు బస్ లు కొనిస్తున్నాం..
పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేస్తున్నాం..
సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయించి 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కి ఒప్పందం చేసుకుంటున్నాం..
అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో ప్రభుత్వ స్కూల్స్ బాగు చేయించాం..
60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి దేశం లోనే రికార్డ్ సృష్టించాం..
2 ఏళ్ల లో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం..
కేసీఆర్ లక్ష కోట్ల తో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరం అయింది..
60 ఏళ్ల లో కాంగ్రెస్ కట్టిన నాగార్జున సాగర్,శ్రీశైలం,ఎస్ ఆర్ ఎస్ పీ,జూరాల లాంటి ప్రాజెక్ట్ లు ఎలా ఉన్నాయి? కాళేశ్వరం ఎలా ఉందో చర్చకు సిద్ధమా?
మిమ్మల్ని నీ ఊరి తీసినా పాపం లేదు..
తెలంగాణ ధనాన్ని దోచుకున్నారు..
తుంగతుర్తి కి గోదావరి జలాలు తీసుకువచ్చి తీరుతాం..
నల్గొండ జిల్లాలో ఒక గంజాయి మొక్క ఉంది..వచ్చే ఎన్నికల్లో పీకేయాలి..
స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తల్ని గెలిపించే బాధ్యత మాది..
తొరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి..
స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మెజారిటీ తో పార్టీ ని గెలిపియించాలి..
2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ అధికారం లో ఉంటుంది..తెలంగాణ గడ్డ పైన కాంగ్రెస్ జెండా ఎగురుతుంది..తెలంగాణ ను 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా తీర్చిదిదుతాం..
దేశం లోనే మొదటగా తెలంగాణ ఎస్సీ వర్గీకరణ చేసింది..
100 సంవత్సరాల తర్వాత తెలంగాణ లో కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచాం..
మోదీ మెడలు వంచి జనగణన లో కులగణన చేపట్టేలా చేశాం..
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కలిపిస్తున్నాం..
బీసీ లకు రాజ్యాధికారం కల్పించేలా కృషి చేస్తున్నాం

---

**ఉమ్మడి మెదక్ జిల్లా**
**పార్టీ సంస్థగత పునఃనిర్మాణం పై తుది కసరత్తు**
వార్తా 11 లో

---

**రామోజీ ఫిల్మ్‌సిటీ తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా: సీఎం రేవంత్‌రెడ్డి**
వార్తా 2 లో

---

**షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం**
వార్తా 12 లో

---

# మేము ఢిల్లీ రావడానికి సిద్ధంగా ఉన్నాం

**గాంధీ భవన్ లో ప్రెస్ మీట్ లో**
**పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ శాఖ మంత్రి, వాకిటి శ్రీహరి పశు సంవర్ధక శాఖ మంత్రి, అనిల్ కుమార్ యాదవ్ ఎంపీ, బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్, ఈర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే, నూతి శ్రీకాంత్, మెట్టు సాయి, దయాకర్**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పింది అధికారంలోకి రాగానే న్యాయపరమైన అవకాశాలు వినియోగించుకుని కుల సర్వే నిర్వహించుకుని కోర్టు ఆదేశాల మేరకు ప్రామాణిక సర్వే ప్రకారం గతంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు, న్యాయమూర్తుల సలహాలు తీసుకొని శాసన సభలో తీర్మానం చేశాం
బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్ కి అక్కడి నుండి రాష్ట్రపతి కి పంపారు
బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షులు లక్ష్మణ్ బీసీ ల రిజర్వేషన్ల పై అసహనం వ్యక్తం చేస్తున్నారు
బీసీ ల రిజర్వేషన్ల కోసం స్థానిక సంస్థల ఎన్నికలను 18 నెలల గా వాయిదా వేసుకుంటూ పోయాం.. మీరే నిధులు ఆపారు..
బలహీన వర్గాల పట్ల మీకు ఉన్న అభిప్రాయాలు ఏంటి..
రిజర్వేషన్లు కాపాడడానికి తెలంగాణ ఉద్యమంలో అన్ని సంఘాలు జేఏసీ గా ఏర్పడినటు ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం..
మీరు వ్యతిరేకించి మీ పార్టీలోనే మిమ్మల్ని వ్యతిరేకించే పరిస్థితి వస్తుంది
బీజేపీ నేతల మాటలు చల్లితే రాష్ట్రపతి దగ్గరకు తీసుకుపోయి బీసీ రిజర్వేషన్లు 9 వ షెడ్యూల్ లో చేర్చండి
మండల కమిషన్ తీసుకొస్తే కమండల కమిషన్ తెచ్చారు..
బీసీ ముఖ్యమంత్రి అని చెప్పు బీసీ అధ్యక్షుడు బండి సంజయ్ ను తొలగించి కేసీఆర్ తాబేదార్ కిషన్ రెడ్డి ను నియమించారు
మొన్న బీసీ లకు కాకుండా ఎవరికో ఇచ్చారు..
మొన్న 5 ఎమ్మెల్సీలు బలహీన వర్గాలకు వచ్చాయి అది కుల గణన ద్వారా సాధ్యమైంది
మీ పార్టీ కేంద్ర మంత్రులు పార్లమెంట్ సభ్యులు ,రాజ్యసభ సభ్యులు కలిసి ఢిల్లీకి తీసుకెళ్లండి
బీఆర్ఎస్ లో ఉన్న బలహీన వర్గాల నేతలు మీ పార్టీ అధ్యక్షుడు,కార్యనిర్వహక అధ్యక్ష పదవి ప్రతిపక్ష పదవికి బీసీ ఎస్సీ ఎస్టీ లు అర్హులు లేరా..
బీఆర్ఎస్ బీజేపీ లు రిజర్వేషన్లు అడ్డుపడితే తెలంగాణ బలహీన వర్గాల ఐక్యమై..ఈ రిజర్వేషన్లు జారిపోకుండా కాపాడుకునే బాధ్యత బీసీ మేధావులు రాజకీయ నాయకులు కుల సంఘాలది
మేము ఢిల్లీ రావడానికి సిద్ధంగా ఉన్నాం
మేము పంపిన ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర ఉంది దానిని ఆమోదింపజేయండి
శాసన సభ రన్నింగ్ లో లేనప్పుడు ప్రభుత్వాలకు ఆర్డినెన్స్ తెచ్చే హక్కు ఉంటుంది
రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లుకు .. ఆర్డినెన్స్ కి సంబదంధం లేదు
బీసీ ఎస్సీ ఎస్టీ లకు కాంగ్రెస్ పార్టీ చాంపియన్..
42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేస్తున్నాం
బీజేపీ,బీఆర్ఎస్ లు ఢిల్లీలో దోస్తీ గల్లి లో కుస్తీలాగా వ్యవహరిస్తున్నారు
బీజేపీ నేతలు న్యాయపరమైన చిక్కులు తెచ్చే ప్రయత్నం చేస్తుంది..
బరా బర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం ..స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ నేతలు పెరుగుతారు..
బీజేపీ లో బీసీ నేతలకు ప్రధానేతా ఇవ్వాలి కాబట్టి నీకు పదవులు వస్తున్నాయి.. బీసీ లకు అన్యాయం చేయడానికి నీకు జాతీయ అధ్యక్ష పదవి ఇస్తా అన్న పోకండి..
ఇక్కడ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయితే అన్ని రాష్ట్రాల్లో అమలవుతాయి
తెలంగాణ కుల గణన విప్లవాత్మక నిర్ణయమని స్వయాన వారణాసి ప్రజా ప్రతినిధి ఆర్ ఎస్ ఎస్ నేత అన్నాడు
మీ పార్టీ లోని స్వయం సేవక్ సంగ్,విశ్వహిందూ పరిషత్ వాళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దానిని స్వాగతిస్తున్నారు
న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నాం
మేము చేస్తున్న ప్రక్రియ తెలంగాణ సమాజానికి దిక్సూచిగా మారుతుంది
దురాలోచన ఉన్న బుద్ధులు మారాలని అమ్మవారిని వేడుకుంటూ 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు కావాలని



# సీనియర్లకు మళ్లీ ఆశలు

కాకినాడ, జూలై 14, డీపీ అతిపెద్ద రీజనల్ పార్టీ. పైగా బలహీనవర్గాలకు పెద్దపీట అనే నినాదంతో వచ్చిన ఆ పార్టీ..ఎందరో సామాన్యులను నాయకులుగా తయారు చేసింది. అలా నాలుగున్నర దశాబ్దాల టీడీపీ పార్టీలో..సీనియర్ మోస్ట్ లీడర్లు చాలా మందే ఉన్నారు. ఐదారుసార్లు మంత్రులుగా పనిచేసిన వారు..ఆరేడు సార్లు గెలిచిన వాళ్లు..సామాజిక వర్గాల వారీగా, ప్రాంతాల వారీగా సైకిల్ పార్టీకి బలమైన అనుభవమున్న నేతలు ఉన్నారు.అయితే గత ఎన్నికలకు ముందు పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని..రాబోయే 40ఏళ్లు పార్టీ స్ట్రాంగ్‌గా నిలబడేలా నాయకత్వాన్ని పటిష్టం చేసుకోవాలనే ఆలోచనతో..చాలామంది జూనియర్లకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఫస్ట్ టైమ్ గెలిచిన ఎమ్మెల్యేలను కూడా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఇప్పుడున్న క్యాబినెట్‌లో 18మంది కొత్త ముఖాలే. అయితే ఈ మధ్య మంత్రుల పనితీరుపై చాలా సీరియస్‌గా ఉన్నారు చంద్రబాబు.పనితీరు బాలేదని ముఖం మీదే చెప్పయడమే కాదు..మంత్రివర్గంలో మార్పులు, చేర్పులకు రెడీ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే శ్రావణమాసం రాగానే..క్యాబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న ఓ పోస్ట్‌ను భర్తీ చేయడంతో పాటు..నలుగురు, ఐదుగుర్ని తొలగించి వారి స్థానంలో కొత్తవాళ్లను తీసుకుంటారన్న ప్రచారం బయలుదేరింది. పనితీరు బాలేని జూనియర్లను క్యాబినెట్ నుంచి తప్పిస్తారన్న ఊహాగానాలతో..సీనియర్లలో ఆశలు చిగురిస్తున్నాయట. ఉత్తరాంధ్ర టు రాయలసీమ వరకు టీడీపీలో చాలా మంది సీనియర్లు మంత్రి పదవి మీద ఆశలు పెట్టుకున్నారట. అయితే 2024లో బెర్త్ దొరకక కాస్త మౌనంగానే ఉంటూ వస్తున్నారు. జిల్లాలను శాసించే సీనియర్ లీడర్లు కాస్త..సొంత నియోజకవర్గాలకే పరిమితం అవుతూ వస్తున్నారు. అంతేకాదు వైసీపీపై విమర్శల విషయంలో కూడా మంత్రులదే బాధ్యత అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారట.అయితే సీనియర్ల లీడర్లతో అధినాయకత్వం బాగానే ఉంటోంది. మంత్రివర్గంలోకి తీసుకోకపోయినా..పెద్ద పెద్ద పోస్టులు ఇవ్వకపోయినా..పార్టీ కోసమే కొత్త నీరు అన్నట్లుగానే చెబుతూ వస్తోంది. ప్రభుత్వంలో పెద్దగా అనుభవం కలిగినవారు లేకపోవడంతో ధాటిగా విపక్షాల విమర్శలను తిప్పికొట్టలేక పోతున్నారట. ఇప్పుడున్న మంత్రివర్గంలో ఇద్దరు సీనియర్ లీడర్లు రామానాయుడు, పయ్యావుల కేశవ్ పనితీరు మీద మాత్రమే సీఎం సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈసారి విస్తరణలో మళ్లీ సీనియర్లనే తీసుకుంటారని..తమకు అవకాశం దక్కబోతుందని హోప్స్ పెట్టుకుంటున్నారట సీనియర్ టీడీపీ లీడర్లుసబ్జెక్ట్‌పై పట్టుండేవారు. విపక్షం నుంచి ఒక విమర్శ రాగానే అన్ని లెక్కలతో సహా ఇచ్చిపడేసేవాళ్లు. రాజకీయంగా దూకుడుగా ఉండేవారు అవసరమని భావిస్తున్నారట. ఇవన్నీ క్వాలిటీస్ ఉండాలంటే సీనియర్లుగా తమకే అవకాశం ఉంటుందనేది నేతల అంచనాలున్నాయట. ఈ క్రమంలోనే మంత్రివర్గంలో మార్పులు జరిగితే కనుక కచ్చితంగా సీనియర్లకు ధాటిగా మాట్లాడేవారికి కచ్చితంగా చోటు దక్కుతుందని ప్రచారం సాగుతోంది. దాంతో సీనియర్ లీడర్లలో ఫుల్ హుషార్ కనిపిస్తోందట.తమకు అమాత్య కిరీటలు దక్కే రోజు దగ్గరలోనే ఉందని ఊహల్లో తేలియాడుతున్నారట. మళ్లీ అధికారం చేపట్టాలంటే ప్రయోగాలను పక్కన పెట్టి..వైసీపీని కట్టడి చేసేందుకు సీనియర్లను రంగంలోకి దింపే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అదే జరిగితే కొత్తగా పాత ముఖాలను క్యాబినెట్‌లో చూసే రోజులు దగ్గరలోనే ఉండబోతున్నాయ్. అమాత్య పదవి దక్కే సీనియర్ లీడర్లు ఎవరో చూడాలి మరి.

# కేసులు మీద కేసులు

తిరుపతి, జూలై 14, ప్రభుత్వ అండదండలతో రెచ్చిపోతారా?! విచ్చలవిడిగా కేసులు పెడతారా?! మీరు మాపై కేసు మీద కేసు రాస్తే? మేం తప్పక ఇస్తాం రివర్స్ డోసు అంటున్నారు వైసీపీ నేతలు. చట్టబద్ధంకాని కేసులను చట్టబద్ధంగానే తేల్చుకుంటామంటూ సవాల్ చేస్తున్నారు. ప్రైవేట్ కేసులు వేసి ఓవైపు ప్రభుత్వం, మరోవైపు అధికారుల పని పడతామంటున్నారు?! అసలింతకీ ఈ ప్రైవేట్ కేసులంటే ఏంటి?? వాటి ఇంపాక్ట్ ఎలా ఉంటుంది?? ఇదే అంశం ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.మాజీ సీఎం జగన్ వరుస పర్యటనలపై రాజకీయ రచ్చ ఏరేంజ్‌లో అయితే నడుస్తోందో? కేసులు కూడా అదే స్థాయిలో నమోదవుతున్నాయి?! అంతకుముందు గుంటూరు, మొన్నామధ్య పల్నాడు, లేటెస్ట్‌గా బంగారుపాళ్యం పర్యటనపైనా కేసులు ఫైల్ అవ్వడం చర్చనీయాంశమైంది. జగన్ పర్యటనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించడంతోపాటు పూర్తిగా ఆంక్షలు ఉల్లంఘిస్తున్నారంటూ కేసులు మీద కేసులు నమోదవుతున్నాయి. వైసీపీ కీలక నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపైనా కేసులు ఫైల్ అయ్యాయి. అంతేకాదు పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో సింగయ్యను జగన్ కారు ఢీకొట్టిందంటూ జగన్‌పైనా కేసు నమోదవ్వడంపై భగ్గుమన్న వైసీపీ నేతలు రివర్స్ ఎటాక్‌కి రెడీ అయిపోయారు.సంబంధం లేని వాళ్లందరిపై కూటమి ప్రభుత్వం కేసులు పెడుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు? తప్పు ఎవరిదైనా తమ నేతలపైనే కేసులు పెడుతున్నారంటూ ఆగ్రహిస్తున్నారు. అలాంటి వాటికి వైసీపీలో భయపడే వాళ్లు ఎవరూ లేరంటూనే? ప్రైవేట్ కేసులతో ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వ అధికారుల పని పడతామంటున్నారు. ఇక కాస్కోండి అంటూ సవాల్ విసురుతున్నారు. తమపై కక్ష కట్టిన ఏ ఒక్కరిని వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.వైసీపీ నేతల మాటలతో అసలీ ప్రైవేట్ కేసులంటే ఏంటి?? అవి వేస్తే ఏమవుతుందన్న అంశంపై చర్చ మొదలైంది. ప్రైవేటు కేసు వేయడం అంటే? ఒక వ్యక్తి నేరుగా కోర్టులో దాఖలు చేసే ఫిర్యాదు. సాధారణంగా, పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి నిరాకరించినప్పుడు లేదా ఎలాంటి చర్యలు తీసుకోనప్పుడు బాధితులు నేరుగా కోర్టులో ప్రైవేటు కంప్లయింట్ దాఖలు చేస్తారు. ఆ తర్వాత ఫిర్యాదు చేసిన వ్యక్తి మేజిస్ట్రేట్ ముందు హాజరై తన ఇబ్బందులేంటో చెప్పాల్సి ఉంటుంది. ప్రభుత్వాధికారులు ఎందుకు కేసు ఫైల్ చేయలేదో క్లారిటీ కూడా ఇవ్వాలి. ఇక ఇరువర్గాల వాదనల అనంతరం కోర్టు తీర్పునిస్తుంది. అయితే పక్కా ఆధారాలు, తమవైపు ఎలాంటి తప్పులేదనుకున్నప్పుడు మాత్రమే ఈ ప్రైవేట్ కేసులు వేయడానికి సిద్ధమవుతారు. ఇప్పుడు వైసీపీ నేతలు కూడా మేం సిద్ధమంటున్నారు.మొత్తంగా? ప్రైవేట్ కేసులు వేసే విషయంలో వెనక్కి తగ్గేదేలే అంటున్నారు వైసీపీ నేతలు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న వారికి చట్టబద్ధంగానే శిక్ష పడేలా చేస్తామంటున్నారు. మరీ వైసీపీ అన్నట్లుగానే ప్రైవేట్ కేసులు వేస్తుందా?? లేక మాటలతోనే సరిపెడుతుందా?? అన్నది తేలాంటే కాస్త ఆగాల్సిందే.

# కళింగ వివాదం...

శ్రీకాకుళం, జూలై 14, బరిలో నిలిచిన తొలిసారి ఎమ్మెల్యే.. ఆపై మంత్రి.. మరి ఆ నేత ఎలా ఉండాలి? ఎలా నిలదొక్కుకోవాలి? అరుదైన అవకాశాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి?.. కానీ సదరు నేత తనకంటూ ఒక సొంత టీం ను ఏర్పాటు చేసుకోవాలని భావించారు. తన గెలుపు కోసం కృషి చేసిన సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లకు అవకాశం ఇచ్చారు. ఒక ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయినా సరే ఓటమి ఎదురయింది. ఇప్పుడు అదే ఓటమి నుంచి అతనిపై తిరుగుబాటు ప్రారంభం అయ్యింది. ఎట్టి పరిస్థితుల్లో ఆ నేతను తప్పించాల్సిందేనన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. పతాక స్థాయికి చేరుతోంది. ఇంతకీ ఎవరు ఆ నేత? ఏంటా కథ అంటే?.. శ్రీకాకుళం జిల్లాకు( చెందిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై సొంత పార్టీ నేతలే తిరుగుబాటు చేయడం హాట్ టాపిక్ అవుతోంది.శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో పలాస నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. 2009లో ఆవిర్భవించింది ఈ నియోజకవర్గం. ఇప్పటివరకు నాలుగు ఎన్నికలు జరిగాయి. రెండుసార్లు గౌతు కుటుంబీకులే ప్రాతినిధ్యం వహించారు. 2009 వరకు సోంపేట నియోజకవర్గం గా ఉండగా.. పునర్విభజనతో పలాస నియోజకవర్గంగా అవతరించింది. అయితే సోంపేట నియోజకవర్గంలో వరుసగా దశాబ్దాల కాలం గౌతు కుటుంబం హవా నడుస్తూ వచ్చింది. సర్దార్ గౌతు లచ్చన్న కుమారుడు శివాజీ సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. కానీ 2009లో పలాసలో గౌతు శివాజీ హవాకు బ్రేక్ పడింది. మత్స్యకార వర్గానికి చెందిన జుత్తు జగన్నాయకులు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.2014లో మాత్రం తిరిగి శివాజీ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో తాను తప్పుకొని కుమార్తె శిరీష కు అవకాశం ఇచ్చారు. కానీ ఆమె ఓటమి చవి చూశారు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన యువ నేత డాక్టర్ సీదిరి అప్పలరాజు అనూహ్య విజయాన్ని సొంతం చేసుకున్నారు.2018లో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి. ఆ సమయంలో అధినేత దృష్టిలో పడ్డారు ఈ యువ డాక్టర్ అప్పలరాజు. మత్స్యకార వర్గానికి చెందిన అప్పలరాజు అయితే గౌతు కుటుంబ హవాకు చెక్ చెప్పవచ్చని పలాస నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు అధినేత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జగన్మోహన్ రెడ్డి అప్పలరాజును సాదరంగా ఆహ్వానించారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు కట్టబెట్టారు. ఎమ్మెల్యే టికెట్ కూడా ఇచ్చారు. మత్స్యకార వర్గానికి చెందిన మోపిదేవి వెంకటరమణ ఏపీ క్యాబినెట్లో కొనసాగుతుండగా ఆయనకు రాజ్యసభకు పంపించారు జగన్మోహన్ రెడ్డి. అదే సామాజిక వర్గానికి చెందిన అప్పలరాజు దూకుడును గుర్తించిన జగన్ క్యాబినెట్ లోకి తీసుకున్నారు. అంతవరకు కథ బాగానే నడిచింది. కానీ అక్కడి నుంచే అప్పలరాజు ఆలోచనలు మారాయి.పలాస నియోజకవర్గంలో తన గెలుపునకు, తన ఉన్నతికి సహకరించిన సీనియర్లను పక్కన పెట్టారు అప్పలరాజు. యువ నేతలతో సొంత టీం ఏర్పాటు చేసుకున్నారు. సోషల్ మీడియా సైన్యాన్ని నమ్ముకున్నారు. ఒంటెద్దు పోకడలతో చాలామంది సీనియర్లను దూరం చేసుకున్నారు. అప్పట్లోనే సీనియర్లు తిరుగుబాటు చేసి అప్పలరాజు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం అప్పలరాజు పై నమ్మకం పెట్టుకుని టికెట్ ఇచ్చారు. తీవ్ర వ్యతిరేకతతో 42 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు అప్పలరాజు. అందుకే ఇప్పుడు సామాజిక స్లోగన్ తో ముందుకు వస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు. 2029 లో పలాస నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ను కళింగ సామాజిక వర్గానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు నేతృత్వంలో మూడు మండలాల సీనియర్ నేతలు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. సొంతంగా వారే వైయస్సార్ కాంగ్రెస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అప్పలరాజును ఎట్టి పరిస్థితుల్లో తప్పించాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. చూడాలి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో..!

# బిగ్ గేమ్ షురూ..

బిహార్.. ఉత్తర భారత దేశంలో అతిపెద్ద రాష్ట్రాల్లో ఇదీ ఒకటి. ఇక్కడ బీజేపీ, జేడీయూ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. నితీశ్‌కుమార్ వరుసగా 15 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఈ ఏడాది చివరలో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి బిహార్‌లో ఎన్డీఏ అదికారంలో రాకుండా చేయడమే లక్ష్యంగా విపక్ష కాంగ్రెస్, ఆర్జేడీ, జన్ సురాజ్ పార్టీ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో మహారాష్ట్రలో హిందీ వ్యతిరేక నిరసనలు, ఏడీఆర్ ఎన్నికల సంస్కరణల వ్యతిరేకత, నార్వే రాయబారితో కిశోర్ సమావేశం రాజకీయ కుట్రల చర్చను రేకెత్తిస్తున్నాయి.కాంగ్రెస్, ఆర్‌జేడీలతో కూడిన ఇండియా కూటమి బిహారీ గుర్తింపు, సామాజిక న్యాయ ఎజెండాతో ముస్లిం, యాదవ, ఓబీసీ, ఈబీసీ ఓట్లను లక్ష్యంగా చేసుకుంది. ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ అగ్రకులాల ఓట్లను చీల్చడంతోపాటు యువత, నిరుపేదలను ఆకర్షిస్తోంది. కిశోర్ జేడీయూ 25 సీట్లు దాటదని, నితీశ్ కుమార్ మళ్లీ సీఎం కాబోదని సవాల్ విసిరారు. ఇండియా కూటమి సామాజిక న్యాయ ఎజెండాతో బలమైన ఓటు బ్యాంకును ఏర్పరచగలదు. ఈ క్రమంలోనే కీలక పరిణామాలు జరుగుతున్నాయిమహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే (శివసేన యూబీటీ), రాజ్ ఠాక్రే (ఎంఎన్ఎస్) హిందీని మూడో భాషగా పరిచయం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించి, 20 ఏళ్ల తర్వాత కలిశారు. ఈ నిరసనలు మహాయుతి (బీజేపీ?శివసేన) ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, హిందీ విధానాన్ని రద్దు చేయించాయి. బిహారీలపై దాడులు ఈ నిరసనలతో ముడిపడి ఉన్నాయనే అనుమానం ఉంది. ఈ నిరసనలు బీజేపీకి రాజకీయ నష్టం కలిగించి, బిహార్ ఎన్నికల్లో బిహారీ గుర్తింపును లేవనెత్తే ఇండియా కూటమి వ్యూహానికి సహకరిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రశాంత్ కిశోర్‌తో నార్వే రాయబారి సమావేశం కొత్త చర్చకు దారితీసింది. నార్వే గతంలో లిబియా, ఇథియోపియా, శ్రీలంకలో ప్రభుత్వాల మార్పుకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. ఈ సమావేశం ఎన్డీఏను ఓడించే కుట్రలో భాగమనే ఊహాగానాలు ఉన్నాయిఅసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) బిహార్‌లో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోంది, దీనిని ఎన్డీఏ ఆమోదించింది. గతంలో ఎన్నికల బాండ్ల రద్దు, రఫేల్ వివాదంలో బీజేపీని లక్ష్యంగా చేసుకున్న ఏడీఆర్, ఇండియా కూటమికి మద్దతుగా పనిచేస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. ఏడీఆర్ వ్యతిరేకత ఓటరు జాబితా సవరణను దళిత, ఓబీసీ, మైనారిటీ ఓటర్లకు వ్యతిరేకమైన చర్యగా చిత్రీకరిస్తోంది. ఇది ఇండియా కూటమికి రాజకీయంగా లాభిస్తుంది.ఎన్డీఏలో బీజేపీ 74 సీట్లతో బలంగా ఉన్నప్పటికీ, జేడీయూ 43 సీట్లతో బలహీనంగా ఉంది. చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ 243 సీట్లలో పోటీ చేస్తామని ప్రకటించి, ఎన్డీఏ ఓట్లను చీల్చే అవకాశం ఉంది. బిహార్‌లో ఎన్డీఏను ఓడించేందుకు కాంగ్రెస్, ఆర్‌జేడీ, జన్ సురాజ్ వ్యూహాత్మక కదలికలు సాగిస్తున్నాయి. మహారాష్ట్రలో హిందీ వ్యతిరేక నిరసనలు, ఏడీఆర్ ఎన్నికల సంస్కరణల వ్యతిరేకత, నార్వే రాయబారి సమావేశం రాజకీయ కుట్రల చర్చను రేకెత్తిస్తున్నాయి. ఎన్డీఏలో అంతర్గత కలహాలు, చిరాగ్ పాశ్వాన్ స్వతంత్ర వైఖరి ఇండియా కూటమికి అవకాశం కల్పిస్తున్నాయి. అయితే, విదేశీ జోక్యం ఆరోపణలకు ఆధారాలు అవసరం.. బీహార్ ఓటర్ల జాబితాలో అనేక మంది బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ దేశస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఈసీ వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం.. బంగ్లా, నేపాల్, మయన్మార్ దేశాలకు చెందిన అనేక మంది ప్రస్తుతం రాష్ట్రంలో నివాసముంటున్నారని సర్వేలో తేలింది.వారంతా ఆధార్ కార్డులు, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు లాంటి వాటిని అక్రమ మార్గాల ద్వారా పొందినట్లు సమాచారం. సర్వే చేస్తున్న క్షేత్రస్థాయి అధికారులు ఇలాంటి వారిని అనేక మందిని గుర్తించినట్లు తెలుస్తోంది. అక్రమ ఓటర్ల పేర్లను ఆగస్టు 1 నుంచి 30 వరకు గుర్తించి జాబితా నుంచి తొలగించనున్నట్లు ఈసీ వర్గాలు తెలిపాయి. అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేదమే లక్ష్యంగా ఈ సర్వే ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది.కాగా ఇలాంటి సర్వేను చివరిసారిగా 20 ఏళ్ల క్రితం చేశారు. అప్పటి నుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. కాగా అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఈసీ ఈ ప్రక్రియను చేపట్టడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఓటర్ల జాబితా సవరణపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఈసీ చర్యను కోర్టు సమర్థించింది. రాజ్యాంగంబద్ధమైన ప్రక్రియగా పేర్కొంది. అయితే, ఈసీ ఎంచుకున్న టైమ్ పీరియడ్‌ను మాత్రం కోర్టు ప్రశ్నించింది. బిహార్ ఎన్నికలు రసవత్తరంగా మారినప్పటికీ, ఫలితాలే ఈ రాజకీయ ఆటలో విజేతను నిర్ణయిస్తాయి.

# రైళ్లలో సీసీటీవీలు

ముంబై, జూలై 14, (న్యూస్ పల్స్) భారతీయ రైల్వే ప్రయాణికుల భద్రతను పెంపొందించే దిశగా ఒక అద్భుతమైన, సమగ్రమైన ప్రణాళికను ఆవిష్కరించింది. దేశవ్యాప్తంగా మొత్తం 74,000 ప్యాసింజర్ కోచ్‌లు, 15,000 సరుకు రవాణా లోకోమోటివ్‌లలో అత్యాధునిక సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ తాజాగా ప్రకటించింది. అయితే రైలు 100 కిలో మీటర్ల వేగంతో వెళ్తున్నా దృశ్యాలు అత్యంత నాణ్యంగా వచ్చేలా ఇవి పని చేయబోతున్నట్లు పేర్కొంది. ఈ బృహత్తర ప్రాజెక్ట్ ప్రయాణ అనుభవాన్ని మెరుగు పరచడమే కాకుండా రైళ్లలో జరిగే నేరాలకు అడ్డుకట్ట వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సీసీటీవీల ఏర్పాటుకు ప్రధాన లక్ష్యం ప్రయాణికుల భద్రతను గణనీయంగా పెంచడం. రైళ్లలో జరిగే వస్తువుల దొంగతనాలను నియంత్రించడం.

అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవడం. తద్వారా నేరాలను నివారించడం వంటి కీలక ఉద్దేశాలతో ఈ కెమెరాలను అమర్చుతున్నారు. రైల్వే అధికారులు ఈ చర్యల ద్వారా ప్రయాణికులు మరింత సురక్షితంగా, నిశ్చింతగా ప్రయాణించగలరని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ప్యాసింజర్ బోగీలో ప్రయాణికుల గోప్యతకు భంగం కలగకుండా, వారి కదలికలు ఎక్కువగా ఉండే ద్వారాల వద్ద మొత్తం 4 డోమ్ సీసీటీవీ కెమెరాలను అమర్చుతారు. అంటే ప్రతి ప్రవేశ మార్గం వద్ద రెండు కెమెరాలు ఉంటాయి. అదేవిధంగా ప్రతి లోకోమోటివ్‌లో 6 సీసీటీవీ కెమెరాలను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేస్తారు. లోకోమోటివ్ ముందు, వెనుక భాగాలలో ఒక్కో కెమెరా, కార్‌కు రెండు వైపులా డోమ్ టైప్ కెమెరాలతో పాటు, డ్రైవర్ క్యాబిన్‌లో డ్రైవర్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి రెండు డెస్క్ మౌంటెడ్ మైక్రోఫోన్ కెమెరాలు కూడా ఉంటాయి. ఈ సీసీటీవీ కెమెరాలన్నీ అత్యాధునిక సాంకేతికతతో, సర్టిఫికేషన్‌తో వస్తాయి. ఇది వాటి నాణ్యతకు హామీ. రైలు గంటకు 100 కిలో మీటర్ల కంటే ఎక్కువ వేగంతో ప్రయాణిస్తున్నా లేదా తక్కువ కాంతి పరిస్థితుల్లో కూడా స్పష్టమైన చిత్రాలను, వీడియోలను రికార్డు చేయగల సామర్థ్యం వీటికి ఉంది.ఈ భారీ ప్రాజెక్టును అమలు చేయడానికి ముందు ఉత్తర రైల్వే విభాగంలో ఎంపిక చేసిన ప్యాసింజర్ బోగీలు, లోకోమోటివ్‌లలో ప్రయోగాత్మకంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి విజయవంతంగా పరీక్షించారు. సానుకూల ఫలితాల అనంతరం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విస్తృత ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారు. భవిష్యత్తులో సీసీటీవీ డేటాను విశ్లేషించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్సాంకేతికతను వినియోగించుకోవాలని కూడా రైల్వే మంత్రి సూచించారు. ఇండియా ఏఐ మిషన్ సహకారంతో ఈ కెమెరాల డేటాను విశ్లేషించి, అసాధారణ పరిస్థితులను గుర్తించి, భద్రతా చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ చర్యలన్నీ భారతీయ రైల్వేలను భద్రతలో ఒక అడుగు ముందుకు వేయిస్తాయని ఆశిస్తున్నారు.

## తల్లికి వందనం డబ్బులు తిరిగి ఇచ్చేసిన ఓ మహిళ

పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదు వుకు దూరం కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లి వందనం పథకాన్ని అమలు చేస్తోంది. మరింత ఉన్నతంగా ఆలోచించిన ఓ మాతృమూర్తి ఆ డబ్బుల్ని బిడ్డ చదువుతున్న పాఠశాల బాగుకే విని యోగించాలని తిరిగి ఇచ్చేశారు. ఈ ఆదర్శ ఘటన గార మండలం కళింగ పట్నం – మత్స్యలేశం ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ మహిళ తన కుమారుడు స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ఆమెకు తల్లి వందనం పథకం కింద ప్రభుత్వం రూ.13 వేలు ఇచ్చింది. ఆ మొత్తానికి మరో రూ.2 వేలు కలిపి మొత్తం రూ.15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని తిరిగి ఇచ్చేశారు. 'ప్రభుత్వం మా అబ్బాయి చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు సమ కూరుస్తోంది.

## అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



అన్నమయ్య అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్ కు మామిడి కాయల లోడ్తో ఓ లారీ బయల్దేరింది. 16 మంది మామిడి కాయలు కోసే కూలీలు లారీపై కూర్చున్నారు. రెడ్డిపల్లె చెరువు కట్ట మీదకు రాగానే లారీ అదుపు తప్పి బోల్తా పడింది. కూలీలంతా లారీ కింద ఇరుక్కుపోయారు. అందులో ఏడుగురు మృతి చెందారు. కొంతమందికి తీవ్రగాయాలు అయ్యాయి.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అమరావతి జూలై 14 :- అన్నమయ్య జిల్లాలో రా  జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# పవన్ వర్సెస్ ప్రకాష్ రాజ్



బెంగళూరు, జూలై 14, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ లేటెస్ట్ కామెంట్స్ సోషల్ మీడియాలో ప్రకంపనలు రేపుతున్నాయి. హిందీని రాజభాష అన్న పవన్ కళ్యాణ్.. దాన్ని ఆదరిస్తే తప్పేంటని అన్నారు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు సమర్ధిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ కి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.గచ్చిబౌలి స్టేడియం వేదికగా 'రాజభాష విభాగం స్వర్ణోత్సవ సమ్మేళం' జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష తల్లి అయితే? హిందీ పెద్దమ్మ వంటిది. మాతృభాష ఇంట్లో కుటుంబ సభ్యులతో మాట్లాడుకోవడానికే, బయటకు వెళితే హిందీ భాష కావాలి అన్నారు. తెలుగు చిత్రాలు హిందీలో ఆదరించబడుతున్నాయి. అలాంటప్పుడు హిందీని మనం ఆదరిస్తే తప్పేంటి.. అని చెప్పుకొచ్చారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు హిందీని నిర్బంధం చేయడాన్ని వ్యతిరేకిస్తున్న క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చర్చకు తెరలేపాయి.పవన్ కళ్యాణ్ హిందీ భాషను సమర్ధిస్తూ చేసిన కామెంట్స్ పై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. బీజేపీ పార్టీకి పూర్తి అనుకూలంగా మారిన పవన్ కళ్యాణ్.. వారిచ్చిన స్క్రిప్ట్ ఫాలో అవుతున్నారని, గతంలో ఈయనే గో బ్యాక్ హిందీ అనే నినాదం చేశాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుబట్టాల్సిన అవసరం లేదు. హిందీ నేర్చుకోవడం వలన వచ్చిన నష్టం ఏమీ లేదు. నార్త్ ఇండియాలో సౌత్ విద్యార్థులు, ఉద్యోగులు హిందీ రాక పడే బాధలు తెలిస్తే ఇలా మాట్లాడరు.. అంటూ పవన్ కళ్యాణ్ కి కొందరు మద్దతు ప్రకటిస్తున్నారు.కాగా పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై నటుడు ప్రకాష్ రాజ్ స్పందించారు. ట్విట్టర్ ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పై ఘాటైన విమర్శలు చేశాడు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ కి సంబంధించిన వీడియో షేర్ చేసిన ప్రకాష్ రాజ్? 'మరీ ఈ రేంజ్ కి అమ్ముకోవడమా.. ఛీ ఛీ' అని కామెంట్ పోస్ట్ చేశాడు. బీజేపీ పార్టీకి పవన్ కళ్యాణ్ తొత్తుగా మారాడనే అర్థంలో ప్రకాష్ రాజ్ అసహనం వ్యక్తం చేశారు. ప్రకాష్ రాజ్ ట్వీట్ వైరల్ గా మారిందిగతంలో కూడా పలుమార్లు పవన్ కళ్యాణ్ రాజకీయ నిర్ణయాలను ప్రకాష్ రాజ్ వ్యతిరేకించారు. బీజేపీ విధానాలతో పూర్తిగా విభేదించే ప్రకాష్ రాజ్.. ఆ పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తూ ఉంటారు. ఒక శాతం ఓటు బ్యాంకు లేని బీజేపీతో పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముందని గతంలో ప్రకాష్ రాజ్ విమర్శలు గుప్పించారు. ఇక తిరుమల లడ్డు వివాదంలో సైతం పవన్ కళ్యాణ్-ప్రకాష్ రాజ్ మధ్య మాటల యుద్ధం నడిచింది.

# ప్రభుత్వ కార్యాలయాలకు సత్రాలే దిక్కా...

మెదక్, జూలై 14, నిత్యం రద్దీగా ఉండే కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు ఆలయసత్రాలె దిక్కయ్యాయి. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరువలో ఉండటం, రాజీవ్ రహదారిని అనుకోని రెవెన్యూ గ్రామాలు ఉండడం ఈ మండలానికి భలే డిమాండ్ ఉంటుంది. కానీ రెవెన్యూ కార్యాలయానికి భవనం నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం లేదంటూ అధికారులు సాకు చెప్పడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి.కొమురవెల్లి మండలంగా ఏర్పడి 10 సంవత్సరాలు గడిచినప్పటికీ పోలీస్ స్టేషన్ కు మాత్రమే స్థలం కేటాయించి భవన నిర్మాణం జరిగింది. మండల పరిషత్ కార్యాలయం ఆలయసత్రం భవనంలోనే కొనసాగుతుండగా ప్రవేటు అద్దె భవనంలో తహసిల్దార్ కార్యాలయం కొనసాగుతుంది. తహసిల్దార్ భవనం ఖాళీ చేయాలంటూ ఓనరు ఇటీవలే ఆదేశించినట్లు తెలిసింది. అయితే మరెఎక్కడ కార్యాలయానికి సరిపడే భవనాలు లేకపోవడంతో ఆ భవనాన్ని అధికారులు ఖాళీ చేయలేకపోతున్నారు.ఇదివరకు పోలీస్ స్టేషన్ కొనసాగిన ఆలయ భవనంలోకి తహసిల్దార్ కార్యాలయాన్ని మార్చేందుకు ఆలయ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. మండల విద్యాధికారి కార్యాలయం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతుండగా, వ్యవసాయ శాఖ కార్యాలయం రైతు వేదికలో కాలమెల్లదిస్తుంది. ఐకెపి భవనానికి గ్రామైక్య సంఘం భవనం సరిపడింది. నిత్యం ప్రజలకు అవసరమైన మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, కార్యాలయాల ఊసే లేదు. తహసిల్దార్ కార్యాలయం కొనసాగుతున్న భవనానికి సుమారు రూ.10 లక్షలు అద్దె బకాయి ఉండటం ఖాళీ చేయడానికి ప్రధాన కారణమని స్థానికులు తెలిపారు. ఆధ్యాత్మిక రంగంలో అత్యంత పేరుగాంచిన కొమురవెల్లి రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి లేదంటూ అధికారులు చెప్పటం పట్ల పలువురు విమర్శలు చేస్తున్నారు. సామూహిక ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం సుమారు 2 ఎకరాల భూమి అవసరం ఉంటుందని అందుకు సంబంధించిన భూసేకరణ జరగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి, నాయకుల పట్టింపులేనితనానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ఆలయ భవనాలలో కొనసాగుతున్న కార్యాలయాల్లో వసతులు లేమి ప్రజలకు అసౌకర్యంగా మారిందని జిల్లా అధికారులు జోక్యం చేసుకొని కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండల కేంద్రం ఏర్పాటైనప్పటి నుండి తహసిల్దార్ కార్యాలయం ప్రైవేటు అద్దె భవనంలో కొనసాగుతుంది. అద్దె చెల్లింపులో జాప్యం అవడం వల్లనే ఓనరు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్న విషయం నిజమే. ప్రస్తుతానికి కార్యాలయానికి సరిపడే భవనం మరెక్కడ లేకపోవడంతో ఇదివరకు పోలీస్ స్టేషన్ కొనసాగిన భవనాన్ని అద్దెకి ఇవ్వాలంటూ ఆలయ అధికారులకు నివేదిక పంపించాం.

త్వరలోనే కార్యాలయాన్ని ఖాళీ చేసి ఆలయ సత్రంలోకి మార్చుతాం. సామూహిక ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్నము. భూ సేకరణ చేసి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తాం.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 14 :**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల,బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన జి. నాగరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమి వివరాలు రెవెన్యూ రికార్డులలో తప్పుగా నమోదు చేయడం జరిగిందని,సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.నెన్నెల మండలం జంగాల్పేట్ గ్రామానికి చెందిన మరుశెట్టి లక్ష్మయ్య తమకు చెందిన పట్టా భూమిని ఎలాంటి సమాచారం లేకుండా ఇతరులు పట్టా చేసుకున్నారని,ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మత్స్యకారులు తమ దరఖాస్తులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం పొంది చెరువులలో చేపలు పట్టే వారు లైసెన్స్ పొంది గోదావరి నదిలో చేపలు పట్టడం వలన తాము నష్టపోతున్నామని,అట్టి లైసెన్స్ లను రద్దు పరిచి తమను ఆదుకోవాలని కోరారు.మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన దుర్గం ప్రమీల నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం పెద్దనపల్లి గ్రామంలోని 10వ వార్డు మాజీ కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్ తమ వార్డులో గతంలో అంగన్వాడీ కేంద్రం ఉండేదని,గ్రామాల విభజన సమయంలో తీసివేశారని, తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఆదివాసీ నాయకపోడు హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు తమ దరఖాస్తులో అడవికి ఆదావాసీలను దూరం చేసే జీ.ఓ.నం.49ను రద్దు చేయాలని కోరారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధులు జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పోస్టులను భర్తీ చేయాలని, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మందమర్రి మండలం క్యాతనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎం.పి.టి.సి. గోపు రాజం మండల తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థలో ఉందని, వర్షం పడితే రెవెన్యూ రికార్డులు పాడయ్యే ప్రమాదం ఉందని,ఈ విషయమై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖనికి చెందిన ముడుతన పెల్లి సారయ్య తనకు జిల్లాలోని కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో గల భూమి నిషేధిత జాబితాలో చూపుతుందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 39 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీతం చాలగం లేదు కంగనా హాట్ కామెంట్స్

ముంబై జూలై 14, (న్యూస్ పల్స్) రాజకీయాలు అంటేనే మన దేశంలో అదో మురికి కూపం అంటారు అందరు. ఇక నేటితరం యువత నిరుద్యోగం కారణంగా నేతల వెంట తిరుగుతూ టైంపాస్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేది మాత్రం సంపన్నులే. ప్రజల్లో ఇమేజ్ ఉన్నా పాకెట్లో మనీ లేకపోతే ఓట్లు రాలవు. ఇక ప్రజాప్రతినిధిగా ఎన్నికైతే చాలా మంది ప్రజాసేవను వదిలేసి సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కానీ, ఎంపీ కంగనా రనౌత్ మాత్రం ప్రజాప్రతినిధి జీతం దేనికి చాలదంటున్నారు. ఇంకో ఉద్యోగం చేస్తే కానీ బతుకుబండి సాగదని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ నాయకుల ఆర్థిక సవాళ్లను, నిజాయితీతో రాజకీయాలు చేయడం వల్ల ఎదురయ్యే ఆటంకాలను ఎత్తి చూపుతున్నాయి.కంగనా రనౌత్ తన ఎంపీ జీతం 50?60 వేల రూపాయలు ఉంటుందని, అయితే నియోజకవర్గంలో పర్యటనలు, పీఏలు, పార్టీ నేతల సమావేశాలు, ఇతర ఖర్చులు లక్షల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఖర్చులను భరించడానికి ఎంపీ జీతం సరిపోదని, అందుకే అదనపు ఉద్యోగం లేదా వ్యాపారం అవసరమని స్పష్టం చేశారు. నిజాయితీతో రాజకీయాలు చేయాలనుకునే వారికి ఇది మరింత సవాలుగా ఉంటుందని అన్నారు. ఈ వ్యాఖ్యలు నాయకులు తమ నియోజకవర్గ బాధ్యతలను నిర్వహించడానికి ఎదుర్కొనే ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. ఆర్థిక నిజాయితీ, పారదర్శకతపై ప్రశ్నలను లేవనెత్తుతుంది. చాలా మంది ఎంపీలు వ్యాపారవేత్తలు, న్యాయవాదులు లేదా ఇతర వృత్తుల్లో ఉంటూ ఆర్థిక స్థిరత్వాన్ని పొందుతున్నారని ఆమె సూచించారు. ఈ సందర్భంలో, రాజకీయాలను పూర్తి సమయం వృత్తిగా చేయడం సామాన్య ఎంపీలకు సవాలుతో కూడుకున్న విషయంగా కనిపిస్తుంది. ఈ వాదన రాజకీయ వ్యవస్థలో ఆర్థిక సమస్యలు, వాటి పరిష్కారంపై చర్చకు దారితీస్తుంది.నియోజకవర్గంలో పర్యటనలు, సమావేశాల నిర్వహణ, సిబ్బంది నిర్వహణ, ప్రచార కార్యక్రమాలు వంటివి భారీ ఖర్చులకు దారితీస్తాయి. ఈ ఖర్చులు ఎంపీల జీతంతో సమతూకంలో ఉండవు. అందుకే అదనపు ఆదాయ వనరులు అవసరమని కంగనా వాదన. ఈ సందర్భంలో, రాజకీయ వ్యవస్థలో ఖర్చుల నిర్వహణ, పారదర్శకత, ఎంపీలకు అందించే ఆర్థిక సౌకర్యాలపై పునరాలోచన అవసరమని కంగనా వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. రాజకీయాల్లో నిజాయితీతో ఉండే వారు ఎదుర్కొనే సవాళ్లను వెల్లడిస్తున్నాయి. నిజాయితీగా రాజకీయాలు చేయాలనుకునే వారికి ఆర్థిక ఒత్తిడి ప్రధాన అడ్డంకిగా ఉంటుంది. ఈ సమస్య రాజకీయ వ్యవస్థలో సంస్కరణల అవసరాన్ని సూచిస్తుంది.

# 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలు

హైదరాబాద్ జూలై 14, దేశంలో ఎన్నో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వీటిని లైఫ్లో ఒక్కసారైనా కూడా చూడాలని భావిస్తారు. అయితే ఒక్కో పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి కష్టం. అన్నింటిని కూడా ఒక ట్రిప్లో పూర్తి చేయాలని అనుకుంటారు. ముఖ్యంగా ప్రముఖ పుణ్య క్షేత్రాలైన అయోధ్యతో పాటు దాని చుట్టూ ఉన్న ఆలయాలను సందర్శించాలని భావిస్తారు.అలాంటి వారికి ఐఆర్సీటీసీ బెస్ట్ ప్యాకేజీని అందిస్తోంది. ఈ ప్యాకేజీలో మొత్తం 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలను సందర్శించవచ్చు. ఈ యాత్ర జులై 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ టూర్లో అయోధ్యతో పాటు వారణాసి, ప్రయాగ్రాజ్, నాసిక్, రామేశ్వరం వరకు ఈ టూర్ ఉంటుంది. మొత్తం 150 మంది ప్రయాణికులతో భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ ట్రైన్లో యాత్రకు తీసుకెళ్తారు. ఈ యాత్రకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.1,15,180 ఛార్జ్ చేస్తారు. ఈ ప్యాకేజీలో ఏసీ 3 టైర్లో హోటల్ గదుల్లో ట్రిపుల్ షేర్ అయితే రూ.1,15,180, డబుల్ షేర్ అయితే రూ.1,17,975, సింగిల్ షేర్ అయితే రూ.1,37,545 ఛార్జ్ చేస్తారు. అదే ఏసీ 2 టైర్ అయితే ట్రిపుల్ షేర్లో రూ.1,37,325, డబుల్ షేర్ రూ.1,40,120, సింగిల్ షేర్ అయితే రూ.1,59,690 అవుతుంది.ఏసీ 1 టైర్ అయితే రూ.1,63,585 కి ట్రిపుల్ షేర్, డబుల్ షేర్ అయితే రూ.1,66,380, సింగిల్ షేర్ అయితే రూ.1,85,950 అవుతుంది. అదే 5 ఏళ్ల నుంచి 11 ఏళ్ల పిల్లలకు టికెట్ ధర అయితే రూ.1,07,615 ఐఆర్సీటీసీ తీసుకుంటుంది.

# రాజాసింగ్... లక్ష్మణ... నెక్స్ట్ ఎవరు

హైదరాబాద్, జూలై 14, బీజేపీ అంటేనే క్రమశిక్షణ గల పార్టీ. అధికారం కోసం, పదవుల కోసం కాకుండా సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు ఉంటారు. కానీ, మోదీ ప్రధాని అయ్యాక దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇందుకోసం బీజేపీ వివిధ పార్టీల్లోని కీలక నాయకులను చేర్చుకుంది. దీంతో పార్టీ సిద్ధాంతం పక్కకుపోయింది. దీంతో పాత కొత్తల కలయిక కొన్ని రాష్ట్రాల్లో పార్టీకి ఇబ్బందిగా మారుతోంది. తెలంగాణలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఇందుకు మొన్న రాజీసింగ్, ఈ రోజు లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం.తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇచ్చింది. ప్రధా మోదీ స్వయంగా ప్రకటించారు. ఈ ప్రకటన రాజకీయ చర్చకు దారితీసింది. ఈ క్రమంలో తాజాగా బీజేపీ నేత కె.లక్ష్మణ్, ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను గుర్తు చేస్తూ, ఈ హామీని పునరుద్ఘాటించారు. అదే సమయంలో, ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించడం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.బీజేపీ తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమిస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించింది. ఈ హామీని పునరుద్ఘాటిస్తూ, బీజేపీ నేత కె.లక్ష్మణ్, ఇతర రాష్ట్రాల్లో బీసీ నేతలను ముఖ్యమంత్రులుగా చేసిన చరిత్రను ఉదాహరణగా చూపారు. ఈ ప్రకటన తెలంగాణలో బీసీ ఓటర్లను ఆకర్షించే లక్ష్యంతో చేసిన రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది, ఎందుకంటే రాష్ట్రంలో బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నారు.

బీసీ ఓటర్లు రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. బీజేపీ ఈ హామీ ద్వారా బీసీ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో పోటీ పడేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, ఈ హామీ నిజమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందా లేక ఎన్నికల వ్యూహంగా మాత్రమే పరిమితమవుతుందా అనేది చర్చనీయాంశం.గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను రాష్ట్ర బీజేపీ జాతీయ నాయకత్వానికి పంపింది, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించింది. ఈ రాజీనామా బీజేపీలో అంతర్గత ఇబ్బందులను సూచిస్తుంది. రాజాసింగ్ రాజీనామా వెనుక బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశం ఉందా లేక ఇతర రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ రాజీనామా బీసీ సీఎం హామీతో నేరుగా సంబంధం కలిగి ఉందా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.కె.లక్ష్మణ్, బీజేపీ ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను ఉదహరించారు. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్లో కల్యాణ్ సింగ్, బిహార్లో నితీష్ కుమార్ (సంబంధిత సమయంలో బీజేపీ మిత్రపక్షం) వంటి బీసీ నేతలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. తెలంగాణలో కూడా బీజేపీ గతంలో బీసీ నేతలైన చలపతిరావు, బండారు దత్తాత్రేయ, బండి సంజయ్లను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించింది. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రం తాజాగా బీసీకి అధ్యక్ష పగ్గాలు అప్పగించకపోవడాన్ని తప్పు పడుతున్నాయి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ బీసీలపై "మొసలి కన్నీరు" కారుస్తోందని, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇదిలా ఉంటే.. బీజేపీ అధ్యక్ష పగ్గాలు ఆ పార్టీలో అంతర్గత ఒత్తిడికి దారితీసినట్లు తెలుస్తోంది.గతంలో బీసీ నేతలైన ఈటల రాజేందర్, డీకే.అరుణ, ధర్మపురి అర్వింద్ వంటి వారిని ప్రముఖ పదవులకు పరిగణించినప్పటికీ, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బీసీ నేతను ఎంపిక చేయకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ క్రమంలో బీసీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, తాజాగా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి అంటూ చేసిన వ్యాఖ్యలు అసలు బీజేపీలో ఏం జరుగుతోంది అన్న చర్చకు దారితీశాయి.

# మళ్లీ తెరపైకి కేబినెట్ విస్తరణ

హైదరాబాద్, జూలై 14, తెలంగాణ కాంగ్రెస్ లో రాజకీయాలు నిరంతరం వేడిపుట్టిస్తూనే ఉంటాయి. మంత్రి వర్గ విస్తరణ అధినాయకత్వం ఎలాగోలా పూర్తి చేసింది. రేవంత్ రెడ్డి కేబినెట్ లో మొన్నటి వరకూ మొత్తం ఆరు పోస్టులు ఖాళీగా ఉండగా అందులో మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ఎస్సీలో మాల, మాదిగ సామాజికవర్గానికి చెందిన నేతలతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు ఇచ్చారు. మంత్రివర్గం విస్తరణ జరిగిన వెంటనే కొంత అసంతృప్తులు బయటకు వచ్చినప్పటికీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షినటరాజన్ లు అసంతృప్త నేతలను బుజ్జగించారు. స్థానికసంస్థల ఎన్నికల తర్వాత మిగిలిన మూడు పోస్టులను భర్తీ చేస్తామని పార్టీ హైకమాండ్ చెబుతుంది. అయితే తనకు మంత్రి పదవి దక్కని నేతలు మాత్రం పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. తమ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమవుతున్నారు. అంతే తప్ప తాము రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై వారు స్పందించడం లేదు. భవిష్యత్ లోనూ మంత్రి పదవి దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం లేదని తెలిసిన తర్వాత పూర్తిగా నిరుత్సాహంలో పడిపోయారు. అందులో ప్రధానంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒకరు. ఆయన తనకు మంత్రి పదవి తప్పకుండా వస్తుందని భావించారు. ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అయితే అనేక కారణాల వల్ల ఆయనకు మంత్రి పదవి దక్కలేదు.. తనకు మంత్రి పదవి వస్తుందని, హోంమంత్రి పదవి ఆశిస్తున్నట్లు కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో అన్నారంటే ఆయన ఎంత కాన్ఫిడెన్స్ గా ఉన్నారో అర్థమవుతుంది. తనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ కు మంత్రి పదవి దక్కినా తనకు దక్కకపోవడానికి ప్రధాన కారణం రెడ్డి సామాజికవర్గమేనని అందరికీ తెలుసు. దీంతో పాటు జిల్లా కూడా ఒక కారణం. ఇప్పటికే నల్లగొండ జిల్లా నుంచి తన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. మరో పదవి ఇవ్వాలంటే ఒక కుటుంబంలో ఇద్దరికి అనేది పార్టీ హైకమాండ్ కు కూడా ఇబ్బందికరంగా మారింది. అందువల్లనే మొన్న మంత్రి వర్గ విస్తరణలో రెడ్డి సామాజికవర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారు.. ఇక ఇప్పుడు త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. మంత్రివర్గంలో ముస్లిం సామాజికవర్గానికి చెందిన వారు లేరు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రానున్న మూడు పోస్టులు కూడా ప్రాంతాల పరంగా, సామాజికపరంగా ఇతరులకు కేటాయించే అవకాశముందన్న సమాచారం అందడంతోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైలెంట్ గా ఉన్నారని తెలిసింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల వరకూ కొంత సంయమనాన్ని పాటించి తర్వాత రాజగోపాల్ రెడ్డి తన అసంతృప్తిని బహిరంగంగా వెళ్ల గక్కే అవకాశముంది. చూస్తుంటే ఆ మూడు పోస్టులను కూడా ఇతర సామాజికవర్గాలకు, బలహీనవర్గాలకు కేటాయించి రెడ్ల వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టేయాలన్న యోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్న రెడ్డి సామాజికవర్గం నేతలకు మాత్రం ఈసారి కూడా ఆశాభంగమే ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి చూపాలి.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూలై 14 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి గ్రౌండింగ్ కాక మిగిలిన ఉన్న ఇండ్లు వారంలోగా నిర్మాణ పనులను గ్రౌండింగ్ చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు. మండలాల వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి,ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులకు కేటాయించిన దగ్గరి నుండి తీసుకోవాలని స్పష్టం




చేశారు.ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్సైట్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎం పి డి ఓలుహౌసింగ్అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## 244 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై – 14(ప్రజాబలం ప్రతినిధి)** ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 244 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 64, డీఆర్డీఓ కు 32, ఉపాధి కల్పన అధికారికి 15, జిల్లా విద్యాధికారికి 11,:ఎస్ డీసీ, జిల్లా పంచాయతీ అధికారికి ఏడు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి 6, నీటి పారుదల శాఖకు 4, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 3, ఏడీ మైన్స్, జిల్లా వైద్యాధికారి కి రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా అటవీ శాఖ, మత్స్య శాఖ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, సీపీఓ, ఈడీఎంకు ఒకటి చొప్పున వచ్చాయి. ఆయా అర్జీలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు జిల్లా లెక్టర్సందీప్ కుమార్ ఝ

## నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు

## ట్రాక్టర్ ఇసుక రవాణాకు 1500 రూపాయలు మించి చెల్లించవద్దు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**రాజన్నసిరిసిల్లజిల్లా,జూలై 14:(ప్రజాబలం ప్రతినిధి)** ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక ధరలు పెరగకుండా నియంత్రించాలని అన్నారు.ఇసుక సమస్య లబ్దిదారులకు రాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు.

వార్తా పత్రికలో ఇసుక 6 వేలకు అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీని పై మండల స్థాయిలో తహసిల్దార్ లు దృష్టి సారించాలని,లబ్దిదారుల పై రవాణా ఖర్చు మినహా ఇసుక కొనుగోలు నిమిత్తం ఎటువంటి భారం పడటానికి వీలు లేదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద అధిక ధరలకు ఇసుక ఎవరు విక్రయిస్తున్నారో విచారించాలని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జర్గకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక రవాణా కోసం తీసుకుంటే సమాచారం అందించాలని, అటువంటి వారి వారి పై పోలీస్ కేస్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

ఇంటి నిర్మాణానికి మోరం ఎంత అవసరం అవుతుందో పక్కా లెక్కలు వేయాలని అన్నారు. సిరిసిల్ల, వేములవాడ లో మోరం అక్రమ రవాణా జర్గకుండా చూడాలని అన్నారు.నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు చేయాలని అన్నారు.

మండల అధికారులు సెలవు రోజుల్లో హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని , ఏదైనా వ్యక్తిగత పని పై ఉండలేకపోతే ప్రత్యామ్నాయ అధికారి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు లబ్దిదారుల ఉంటే వారి ట్రాక్టర్ లను కూడా ఉపయోగించి ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు.

ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక, మోరం తరలింపు అనుమతుల మేరకు మాత్రమే జరగాలని, అనుమతి పత్రాలు లేనిది జర్గడానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నోటి మాట తో ఇసుక, మోరం తరలించడానికి వీలు లేదని, సరియైన అనుమతి పత్రాలతో మాత్రమే రవాణా చేయాలని లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, జెడ్పీ సి.ఈ.ఓ. వినోద్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు , సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలభిషేకం

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బిసి నాయకులు



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, బిసి నాయకుడు వి నర్సింగ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జియాగూడలోని బాపు జ్యోతిబా పూలే విగ్రహం వద్ద బిసి నాయకులు, ఖైరతాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకట్ సంతోష్, కార్వాన్ నియోజకవర్గ యుత్ కాంగ్రెస్ ఉపాధ్యకురాలు కిర్తి రాకేష్, నాయకులు జి నరేష్, జి హర్షిత్, శివాజి, ఎం సాయిరామ్, షేక్ ఇజయాజ్, జియాగుడ డివిజన్ ప్రజా ఏక్తా పార్టీ అధ్యక్షురాలు వి లక్ష్మీ ప్రసన్న, వి శ్రేయాన్ష్ చంద్ర తదితరులతో కలిసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

# రెండు రోజులు నాలుగు నియోజకవర్గాలకు నీటి సరఫరా బంద్

## మిషన్ భగీరథ పైప్లైన్ మరమత్తు పనులు

## మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి, (జులై 14 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండలం పెద్దరెడ్డిపేట గ్రామ సమీపంలో, 1100 మి,మీ, డయా పైప్ లైన్ సరిదిద్దే క్రమంలో, ఈనెల 15,16, తేదీలలో మెదక్, అందోల్, నియోజకవర్గం నారాయణఖేడ్ నియోజకవర్గలలోని కొన్ని ప్రాంతాలలో, మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, దీనికి ప్రజలు సహకరించాలని, మెదక్ మిషన్ భగీరథ గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం,ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, సోమవారం ఉదయం నుండి పైప్ లైన్ మరమ్మతులు చేయడం జరుగుతు%శీ%దన్నారు, అదనంగా 50, ఎంఎల్ డి నీటి శుద్ధి కర్మాగారంలో, నిర్వహణ పనులు జరగాల్సి ఉందన్నారు, ఈ లీకేజీ కారణంగా, ప్రభావిత ప్రాంతాలలో మొత్తం, మెదక్, నియోజకవర్గం మరియు ఆందోల్, నారాయణఖేడ్, నియోజక వర్గాలలోని, కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరా కు, అంతరాయం ఏర్పడుతుందని వివరించారు, అందువల్ల రెండు పనులు పూర్తి చేయడానికి, ఈ నెల 15,16, రెండు రోజులు అవసరం ఉందని తెలిపారు, జూలై 16, మధ్యాహ్నం నుండి తిరిగి నీటి సరఫరా ప్రారంభం అవుతుందని తెలిపారు, ప్రత్యమ్య నీటి సరఫరాగ స్థానిక వనరులను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని మండలాలకు సమాచారం మేరకు తెలియజేయడం జరిగిందన్నారు, 16వ తారీకు మధ్యాహ్నం నుండి, మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు...

# రాగట్లపల్లిలో చిరుత సంచారం

రాజన్న సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి శివారులో చిరుతపులి సంచారం కలకలం రేపింది. చిరుత సంచరించిన ఆనవాళ్లతో స్థానికులు భయాందోళనలో పడ్డారు. గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

# తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేసిన రాచకొండ పోలీసులు

## తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి, ఫర్నీచర్ ధ్వంసం

## గాలిలోకి కాల్పులు జరిపిన తీన్నార్ మల్లన్న గన్ మెన్

## ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహించిన తెలంగాణ జాగృతి కార్యకర్తలు నిన్న ఉదయం మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడికి దిగారు.కవిత చేస్తున్న బీసీ ఉద్యమాన్ని మల్లన్న తప్పుబడుతూ వ్యాఖ్యలు చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఫర్నీచర్, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ, తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఆందోళనకారులను అడ్డుకునేందుకు తీన్మార్ మల్లన్న గన్ మెన్ గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఘటనలో జాగృతి కార్యకర్త సాయికి బుల్లెట్ గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనపై ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నాయి.తొలుత తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలు కవిత ప్రేరణతో తమపై దాడికి దిగారని, ఆస్తిని ధ్వంసం చేసి తనను హత్య చేసేందుకు యత్నించారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఐపీసీ 147, 148, 452, 307, 427, 506, 353 రెడ్ విత్ 149, 109 సెక్షన్లతో పాటు బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.మరోవైపు జాగృతి కార్యకర్త లింగమయ్య అలియాస్ అశోక్ యాదవ్ ఫిర్యాదు మేరకు తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు అయింది. మల్లన్న వ్యాఖ్యలపై ప్రశ్నించేందుకు క్యూన్యూస్ కార్యాలయం వద్దకు వెళ్లగా, మల్లన్న వర్గం తమపై దాడి చేసి కత్తులు, తుపాకులతో మహిళలను బెదిరించారని, మర్యాదకు భంగం కలిగించారని ఆరోపించారు. దీనిపై 354 బీ, 307, 506, 147, 148, ఆర్మ్స్ యాక్ట్ 25, 27 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## వేములవాడ రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం నివాస గృహాల కూల్చివేత.

### భూ సేకరణ వేగవంతం, 30 ఇండ్ల కూల్చివేత.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో రెండో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఈ క్రమంలో సోమవారం రోజున ఉదయం తిప్పాపూర్ బస్టాండ్ ఎదురుగా ఉన్న నివాస గృహాలను ఖాళీ చేయాల్సిందిగా బాధితులకు 15 రోజుల క్రితమే నోటీసులు జారీ చేశారు. నోటీసుల గడువు ముగియడంతో, సోమవారం ఉదయం నుంచి అధికారులు సుమారు 30 ఇండ్ల కూల్చివేత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నివాస గృహాల బాధితులు ఎన్నో సంవత్సరాలుగా ఈ గృహాలలో నివసిస్తున్నామని, మాకు నష్టపరిహారం ఇవ్వకముందే తమ ఇండ్లను కూల్చి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అధికారుల వివరణ ప్రకారం భూనిర్వాసితుల కు అందవలసిన పరిహారాన్ని ఇప్పటికే కోర్టులో జమ చేశామని, వారి లీగల్ క్లారిటీ ప్రకారమే, చట్టపరంగా కూల్చివేతలు చేపట్టినట్లు తెలిపారు. ముందస్తు జాగ్రత్తల నిమిత్తం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించి, శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నారు.




## వేములవాడలో కలెక్టర్ కూల్చివేత పనుల పరిశీలన.

### గోశాల పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉంచాలి.
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
### అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో నిర్మాణాలకుల్చివేత పనులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పరిశీలించారు. వేములవాడ లోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న పలు నిర్మాణాలను, నివాస గృహాలను, అధికారులు సోమవారం ఉదయం నుండి కూల్చి వేస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతో, భక్తులు, ప్రయాణికులకు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.

కలెక్టర్ రాజన్న గోశాల ఆకస్మిక తనిఖీ.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోషాలలోని జీవాలు, ఆవరణను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గోశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా నియమించిన సిబ్బందికి డ్రెస్ కోడ్ వారి పేర్లతో ఉండాలని సూచించారు. జీవాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

విద్యార్థులతో పాఠాలు చదివించి. తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పిల్లలు హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల న్యాయతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, వేములవాడ అర్బన్ మరియు రూరల్ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత.

### గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు.
### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతని ఇస్తుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 9 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, అర్హులైన 44 మందికి 14 లక్షల ఇరవై వేల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అర్బన్ పట్టణ పరిధిలోని 10 లక్షల 72,000 విలువ గల 32 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ లబ్ధిదారుల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక పథకాన్ని కూడా రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

గత పది సంవత్సరాలలో 10 రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రేషన్ కార్డు లేనివారికి కార్డు లిస్టు వెంటనే ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు, 27 లక్షల 83 వేల అదనపు ఇంటి సభ్యులను రేషన్ కార్డులో నమోదు చేసినట్లు తెలిపారు.

నిరుపేదలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం వారి సొంత ఇంటి కలలు సహకారం చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీరాజ్ చట్టం –2018 కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కెమినేట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మరియు రూరల్ ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


## ఎల్లారెడ్డిపేట మండలం లో చిరుత సంచారం.

### భయాందోళనలలో రైతులు, అటవీ శాఖ అప్రమత్తం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామ శివారులో చిరుత సంచారం కలకలం రేపుతుంది. రాగట్లపల్లి గ్రామానికి చెందిన రైతు సురేష్ ఉదయం తన పొలానికి వెళ్లిన సమయంలో చిరుత పులిని చూశాడు. వెంటనే ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు భయాందోళనకు లోనవుతున్నారు. రైతులు పంట పొలాల్లోకి వెళ్లడానికి వెనుకంజ వేస్తున్నారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. అధికారులు చిరుత అడుగుజాడలను గుర్తించారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ సఖరం మాట్లాడుతూ చిరుత పులి కోసం ఎల్లారెడ్డిపేట శివారు





నుంచి వెంకటాపూర్ శివారు వరకు గాలింపు చర్యలు ముమ్మరం చేశాం. రైతులు అప్రమత్తంగా ఉండాలి. చిరుతను ఎక్కడైనా గమనించిన వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలి అని సూచించారు. చిరుత సంచారంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామస్తులు, ముఖ్యంగా రైతులు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ అధికారులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి గుంపులుగా వెళ్లాలని, ఒంటరిగా వెళ్లకూడదని, అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చికెన్, మటన్ సెంటర్ల నిర్వాహకుల చెలగాటం.

### పశువైద్యాధికారుల మొద్దు నిద్ర, అనారోగ్యానికి గురి అవుతున్న ప్రజలు.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చికెన్ సెంటర్, మటన్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించే పశు వైద్యాధికారులు లేరు. మేక, గొర్రె, కోడిని కోసేముందు 24 గంటల ముందు అట్టి జీవాలను అబ్జర్వేషన్ లో పెట్టి అట్టి జీవాలు ఆరోగ్యంగా ఉన్నాయని సర్టిఫికెట్ జారీ చేసినప్పుడే వాటిని కోసి, వినియోగదారులకు అమ్ముకోవాలి. దానికి విరుద్ధంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జరుగుతుంది. పశువైద్యాధికారి ఉన్నాడా, లేక ఎక్కడికైనా వెళ్లాడా, ఉంటే సక్రమంగా విధులు ఎందుకు నిర్వహించడం లేదు అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆదివారం రోజున ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ప్రజలు కోడిని కొనుక్కొని, గుడి దగ్గర కోసుకొని, వండు కుంటే ఉడకదు, తింటే ఒళ్లంతా ఒకటే దురద. చికెన్ తిన్న ప్రజలు హాస్పటల్ కు పరుగులు తీస్తున్నారు. పొట్టేలు మాంసం అని గొర్రెల మాంసం అమ్ముతున్న మటన్ వ్యాపారస్తుల పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని, ప్రభుత్వ అధికారులు మామూళ్ల మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, పలువురు గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకోకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి వినియోగదారులు సిద్ధంగా ఉన్నారని, గతంలో వీటి పైన వెటర్నరీ డాక్టర్లను వివరణ కోరితే మేము ఏమి చేయాలి, దీనిపై రాజకీయం చేస్తున్నారని సమాధానం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. గ్రామపంచాయతీ అధికారులు గతంలో ఇట్టి షాపులపై జరిమాన వేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం పశువైద్యాధికారులు, గ్రామపంచాయతీ అధికారులు చికెన్, మటన్ అమ్మకాలపై నిత్యం పర్యవేక్షించాలని, వినియోగదారులకు తాజా చికెన్, మటన్ అమ్మకాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనియెడల దీనిపై ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వినియోగదారులు పేర్కొన్నారు.

## బాణామతి చేస్తున్నాడనే నేపంతో యువకుడి హత్య

### హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 14(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:జహీరాబాద్/పట్టణంలో హత్యకు గురైన యువకుడ్ని నిందితులు కిడ్నాప్ చేసి బైక్ పై తీసుకు వెళ్తున్న సీసీ కెమెరాలో రికార్డయినా దృశ్యాల ఆధారంగా నిందితులను పోలీసులు పట్టుకున్నారు,జహీరాబాద్ పట్టణంలో ఈనెల 12న జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండు తరలించారు,ఈ కేసు వివరాలను స్థానిక డీఎస్పీ సైదా నాయక్ మీడియాకు వెల్లడించారు,డీఎస్పీ మాట్లాడుతూ బాణామతి చేస్తున్నాడనే అనుమానమే ఈ దారుణ హత్యకు దారితీసిందని తెలిపారు.నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఒక కారు, మూడు బైక్లు, ఒక కొడవలి,3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కేసును చేదించి నిందితులను పట్టుకున్న పోలీసులను డిఎస్పీ అభినందించారు.

## మంచిర్యాల: మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య

మంచిర్యాల : మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్యకోటపల్లి మండల కేంద్రానికి చెందిన బొమ్మన సంపత్ (30) అనే వ్యక్తి మద్యం మత్తులో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజేందర్ సోమవారం తెలిపారు. ఈనెల 11న రాత్రి తాగిన మైకంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి చెన్నూరు ఆసుపత్రికి అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి భార్య స్వప్న, సోదరుడు రాజేందర్ ఉన్నారు

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన.. జిల్లా ఎస్పీ.**
**ఫిర్యాది సమస్యలను తక్షణ పరిష్కారానికి కృషి చేయాలి**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 14(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపిగకగా విని,తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు.చట్టాన్ని అమలు పరచడం ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది,జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛందంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకే పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ సూచించారు.

# పెండింగ్ పనులపై ఎమ్మెల్యే ఆరా...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 14(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పబ్లిక్ హెల్త్ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు,టీయు ఎఫ్ ఐ డి నిధుల ద్వారా సంగారెడ్డి ,సదాశివపేటలో చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్షించారు,అమృత్ జల పథకం పనులను పెండింగ్ పనులపై ఆరా తీశారు,సంగారెడ్డి పట్టణానికి 44 కోట్ల రూపాయలతో అలాగే సదాశివపేట 8.5 కోట్ల రూపాయలతో అమృత్ జల పథకం ద్వారా మంజూరైన పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు,పెండింగ్ లో ఉన్న 9 పెండింగ్ పనులపై ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని పెండింగ్ పనులు పూర్తి చేయడానికి కృషి చేయాలని సూచించారు,సమీక్షలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కృష్ణ మోహన్ తదితరులు ఉన్నారు..

## పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 14(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**జిల్లాలోని పరిశ్రమల్లో వరుసగా జరుగుతున్న ప్రమాదాలను వెంటనే అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరుస ప్రమాదాలు జరిగి కార్మికులు పిట్టల్లా రాలిపోతున్న ప్రభుత్వ అధికారులు పూర్తిగా స్పందించటం లేదని విమర్శించారు,అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు,ఇటీవల సీగాచి పరిశ్రమలో 45 మంది చనిపోయి, అనేకమంది గాయపడ్డానికి కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.పూర్తిగా నిర్లక్ష్యం ఇచ్చిన సీగాచి యాజమాన్యాన్ని అరెస్టు చేసి శిక్షించాలని అన్నారు. ప్రమాదం జరగడానికి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ పిసిబి,ఫైట్ సేఫ్టీ,భవన నిర్మాణం లాంటి లోపాలు అనేకం కనబడుతున్నాయన్నారు.ఇప్పటి వరకు నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఏ ఒక్కరి పైన చర్యలు తీసుకోవడం లేదన్నారు.ఈ ఘటన మరువక ముందే పాశమైలారంతో మరో పరిశ్రమ లో ప్రమాదం జరిగింది,ప్రాణాపాయం తప్పింది రాష్ట్ర వ్యాప్తంగా గత 5 స. లలో 600 ప్రమాదాలు జరిగి 1116 మంది చనిపోయారు,ఇందులో అత్యధిక్కులు సంగారెడ్డి జిల్లా వారే ఉన్నారు.పాశ మైలారం,గడ్డపోతారం, కాజిపల్లి పటాన్చెరు, హత్నూర,జహీరాబాద్ ఎక్కడో చోట పరిశ్రమలో ప్రమాదం జరుగుతూనే ఉన్నాయి,ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్ గైడ్ లైన్స్ పాటించని యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అన్నారు,ఇటీవల కాలంలో యస్ బి ఆర్గానిక్స్ లో ప్రమాదాలు జరిగి 8మంది మరణించారు ఎంతమంది క్షతఘాత్రులైనా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి ముందస్తుగా తనిఖీలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరుతున్నాం,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్,సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఓదెలలో వైభవంగా ముగిసిన మల్లిఖార్జునస్వామి బ్రహ్మోత్సవాలు....

**నేత్రపర్వంగా రాత్రి పెద్దపట్నం....**
**తెల్లవారుజామున అగ్నిగుండం ప్రవేశం..**
**భారీగా హాజరైన భక్తులు**

పెద్దపల్లి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొలువైన ఓదెల లో బ్రహ్మోత్సవాలు కన్నుల పండువలా జరిగాయి. ఉగాది పర్వదినాన ప్రారంభమైన మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా రాత్రి పెద్దపట్నం , తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు ఆలయ అధికారులు. భారీగా భక్తులు తరలివచ్చారు. పట్నం వేసి బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు భక్తులు. శివనామస్మరణతో మల్లికార్జునస్వామి ఆలయం మారుమ్రోగింది. అగ్నిగుండంలో నిప్పులపై నడిచి భక్తి భావాన్ని చాటుకున్నారు. అగ్నిగుండంలో నడిస్తే చేసిన పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

# సంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యురాలు శ్రీమతి దేవికి సన్మానం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 14(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/బార్ అసోసియేషన్ సభ్యురాలు శ్రీమతి దేవి 2017 లో కాకతీయ విశ్వవిద్యాలయం లో జరిగిన పరీక్షల్లో ఎల్.ఎల్.బి కోర్సులో అత్యధిక మార్కులు సాధించిన సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ స్వర్ణ పథకంతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీమతి దేవిని గోల్డ్ మెడల్ సాధించినందుకు ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మహేష్ మరియు కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల వాహనాలపై తనిఖీలు చేయాలి.

## బిజెపి నేత మంద రాజేందర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల వాహనాలు ప్రభుత్వాన్ని ఉల్లంఘిస్తూ ప్రమాదకరంగా నడుస్తున్నాయని బిజెపి నాయకుడు మంద రాజేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీవో కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఎం వి ఐ ) రజనీ దేవుని కలుసుకొని ఫిర్యాదు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నాయని, వాహనాలలో కనీస భద్రత ప్రమాణాలు పాటించడం లేదని, వాహనాల అద్దాలకు గ్రిల్లులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని, ఇది తీవ్రమైన నిర్లక్ష్యం, ఇలాంటి వాహనాలపై తక్షణమే తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టి పల్లి రవి కిషోర్, బీజేవైఎం మాజీ అధ్యక్షుడు జంగం వంశీ, పెద్దపల్లి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి నీ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మేడిపల్లి సత్యం కు దేవస్థాన అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వస్తి తో స్వాగతం పలికారు. స్వామి వారికి ఇష్టమైన కోడమొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అద్దాల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, రాజన్న ఆలయ ఈవో రాధాబాయి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు శేష వస్త్రం కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఏఈవోలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు జీ. శ్రీనివాస్ శర్మ, ఇన్స్పెక్టర్ ఎం. రాజేందర్ మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల కళాకారుల సంతాపం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), తేదీ 14-07-2025** సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల కళాకారులు సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించడం జరిగింది. ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ ప్రముఖ తెలుగు సినీ నటుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట శ్రీనివాసరావు మరణం చిత్ర పరిశ్రమకు, కళాకారులకు తీరని లోటు అన్నారు. విలక్షణమైన పాత్రలో నటించి ఎంతో మంది ప్రేక్షకులను మెప్పించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు 750 పైచిలుకు చలనచిత్రాలలో నటించి, మరి నాటక రంగాలకు ఆయన చేసిన కళాసేవ ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, జిల్లా ఉద్యమకారుల కళాకారుల అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, వారాల దేవయ్య, కళాకారుల విభాగం న్యాయ సలహాదారుడు నేరెళ్ల తిరుమల గౌడ్, జిల్లా కళాకారుల ఉపాధ్యక్షులు బుర్రి శంకర్, కనపర్తి హనుమాన్, ఆడపు చెందు, గుమ్మడి రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, చిలుముల రమేష్, ప్రెస్ మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య, అన్నారపు హరీష్, బోయినపల్లి మండల కళాకారుల అధ్యక్షులు మొగిలోజు లక్ష్మీరాజ్యం, సావనపల్లి లక్ష్మీరాజం తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ICFAI లా స్కూల్, హైదరాబాద్ 'దీక్షారంభ్ 2025' విద్యార్థి ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభం




హైదరాబాద్, జూలై 14, 2025: IFHE (డీమ్డ్-టు-బీ యూనివర్సిటీ), హైదరాబాద్‌లో భాగమైన ICFAI లా స్కూల్, జూలై 14, 2025న IFHE ఆడిటోరియంలో 'దీక్షారంభ్ 2025' %-% ఒక సమగ్రమైన రెండు వారాల విద్యార్థి ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ న్యాయ కార్యక్రమాలు - BBA.LLB (Hons.), BA.LLB (Hons.), మరియు BAJ.LLB (Hons.) - 2030 బ్యాచ్‌లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన NALSAR యూనివర్సిటీ ఆఫ్ లా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ (డా.) శ్రీకృష్ణ దేవ రావు, స్ఫూర్తిదాయకమైన ముఖ్య ప్రసంగం (కీనోట్ అడ్రస్) చేశారు. ప్రొఫెసర్ ఎల్. ఎస్. గణేష్, వైస్ ఛాన్సలర్, IFHE, హైదరాబాద్, ప్రారంభోపన్యాసం (ఇనాగరల్ అడ్రస్) అందించగా, ICFAI లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) పి. రవిశేఖర్ రాజు ప్రారంభ వ్యాఖ్యలు (ఇంట్రడక్టరీ రిమార్క్స్) పంచుకున్నారు.

తన ప్రసంగంలో, ప్రొఫెసర్ ఎల్. ఎస్. గణేష్ సమయపాలన మరియు పట్టుదల యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ, "జీవితంలో కోల్పోయిన వాటిని %-% డబ్బు, అవకాశాలు, సంబంధాలు మనం తిరిగి పొందవచ్చు. కానీ తిరిగి రానిది సమయం ఒక్కటే. బలంగా ప్రారంభించండి, మీ సమయాన్ని తెలివిగా ఉపయోగించుకోండి, మరియు క్రమశిక్షణ విషయంలో ఎప్పుడూ రాజీపడకండి" అని అన్నారు. న్యాయ విద్య వృత్తిపరమైన మరియు సామాజిక పరివర్తనకు ఒక సాధనమని నొక్కిచెబుతూ, విద్యార్థులు జ్ఞానాన్ని అన్వేషించేవారుగా మరియు విలువలను సృష్టించేవారుగా మారాలని ఆయన ప్రోత్సహించారు.

ప్రొఫెసర్ (డా.) పి. రవిశేఖర్ రాజు ICFAI లా స్కూల్‌ను "ప్రతి విద్యార్థి విద్యాపరంగా, వృత్తిపరంగా, మరియు వ్యక్తిగతంగా ఎదగడానికి అధికారం పొందే అవకాశాల సముద్రం"గా అభివర్ణించారు. విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు భరోసా ఇస్తూ, "మా అధ్యాపకులు మరియు యాజమాన్యం మీకు ప్రతి అడుగులో మార్గనిర్దేశం చేయడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నారు" అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం డా. ఎ. అరుణ్ కుమార్, అసిస్టెంట్ డీన్ (విద్యార్థి కార్యకలాపాలు) స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. ఆయన దీక్షారంభ్ యొక్క లక్ష్యాన్ని హైలైట్ చేస్తూ, "ఇది కేవలం ఓరియంటేషన్ కాదు, మా ప్రాంగణంలోకి అడుగుపెడుతున్న ప్రతి న్యాయాభిలాషికి ఇది ఒక పరివర్తన ప్రయాణానికి ప్రారంభం" అని అన్నారు.

ప్రొఫెసర్ (డా.) శ్రీకృష్ణ దేవ రావు యొక్క ముఖ్య ప్రసంగం లోతైన ప్రభావాన్ని చూపింది. ఆయన విద్యార్థులను క్రమశిక్షణ, నిజాయితీ మరియు కరుణను వారి న్యాయ వృత్తికి పునాది రాళ్ళుగా స్వీకరించాలని కోరారు. "న్యాయం కేవలం ఒక వృత్తి కాదుబీ అది న్యాయం అందించడానికి ఒక పిలుపు (కాలింగ్). క్రమశిక్షణ కలిగిన మనస్సు మరియు కరుణ కలిగిన హృదయం మిమ్మల్ని ఈ రంగంలో చాలా దూరం తీసుకెళ్లగలవు" అని ఆయన వ్యాఖ్యానించారు. గాంధీజీని ఉటంకిస్తూ, "మీరు ప్రపంచంలో చూడాలనుకునే మార్పు మీరే అవ్వండి భవిష్యత్ న్యాయవాదులకు ఇది చాలా నిజం" అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ న్యాయ స్వభావాన్ని కూడా ఆయన నొక్కిచెబుతూ, "ఒక అనుసంధానిత ప్రపంచంలో, న్యాయ పట్టభద్రులు ప్రపంచ అవగాహన కలిగి ఉండాలి మరియు స్థానికంగా కట్టుబడి ఉండాలి. అది సైబర్ చట్టం అయినా, మానవ హక్కులైనా, లేదా పర్యావరణ న్యాయమైనా మీరు ఆసక్తిగా మరియు నిబద్ధతతో ఉంటే మీ పరిధి అపరిమితం" అని అన్నారు.

## ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మహిళలకు విరివిగా బ్యాంకు రుణాలు.

### మహిళా సంఘాల మగువలకు ఆర్థిక చేకుర్పు.

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు (డి.ఆర్.డి.ఓ. )





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూలై 14 :** ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మహిళలకు విరివిగా బ్యాంకు రుణాలు అందించుట జరుగుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు (డి.ఆర్.డి.ఓ. ) సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.

గత ఆర్థిక సంవత్సరం 2024-25 కు గాను రూ.223 కోట్ల లక్ష్యానికి గాను 2596 సంఘాలకు రూ.230 కోట్లు ప్రగతి (103.80%) సాధించినందుకు రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా పురస్కారం అందుకున్నదని తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరం అనగా 2025 -26 గాను రూ.222 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 618 సంఘాలకు గాను రూ.54 కోట్ల 39 లక్షల ప్రగతి సాదించడం జరిగినదని, వ్యవసాయ పెట్టుబడితో పాటుగా ఇట్టి బ్యాంకు రుణాలతో మహిళలు వివిధ రకాల ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, చిన్న తరహా వ్యాపారాలు ఫ్యాన్సీ స్టోర్లు, కిరాణం, హెూటల్, పిండి గిర్నీలు, చికెన్ షాపుల వంటి వ్యాపారాలకి పెట్టుబడులుగాఉన్న వ్యపారాలు పెంపొందించుకొడానికి ఉపయోగించుకోవడం జరుగుచున్నదని ఆయన తెలిపారు.

## నిర్బంధాలు మధ్య పండుగలు జరపడం సరికాదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.



**సికింద్రాబాద్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )జూలై 14**

నిర్బంధాల మధ్య పండుగలు జరపడం సరికాదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన సికింద్రాబాద్ లోని మహంకాళి ఆలయ వద్ద పర్యటించారు. ఆదివారం బోనాల సందర్భంగా అమ్మవారి దర్శనం సమయంలో భక్తులు ఎదుర్కొన్న ఇబ్బందులను పలువురు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మీడియా తో మాట్లాడుతూ నిర్బంధాల మధ్య పండుగలు, జాతర లను నిర్వహించడం వలన భక్తులు ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. భక్తులు సంతోషంగా భక్తి శ్రద్ధలతో పండుగలు జరుపుకునేలా స్వేచ్ఛా యుత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుండి భక్తులు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యానికి గురికాకుండా బోనాల ఉత్సవాలను ఘనంగా, సంతోషంగా జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేస్తూ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గంటల తరబడి భక్తులను దర్శనం కోసం వెళ్లకుండా అడ్డుకోవడం, సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుచుకోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అమ్మవారికి తొలిపూజ, హారతిని కూడా సకాలంలో నిర్వహించకపోవడాన్ని తప్పుపట్టారు. అమ్మవారి దర్శనం, బోనాల సమర్పించేందుకు లక్షలాది మంది భక్తులు వస్తారని, వారు ఇబ్బందులకు గురికాకుండా



చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వం పై ఉందన్నారు. జాతర నిర్వహణ, ఏర్పాట్లలో భాగస్వాములైన దేవాదాయ, పోలీసు, ట్రాఫిక్, జిహెచ్ఎంసి రెవెన్యూ, వాటర్ వర్క్స్, ఎలెక్ట్రికల్, హెల్త్ తదితర శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులకు సేవలందించిన వాలంటీర్ లు, ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, మహేష్ యాదవ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## రేపటి బహుజనోద్యమ గీతం "బహుజనగణమన"



ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్, తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ బీసీ జనగణన, ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం, సమానహక్కుల కోసం రాసిన "బహుజనగణమన" దీర్ఘకావ్యం సోమవారం నాడు రెండు తెలుగు రాష్ట్రాలలో వందలాది కేంద్రాలలో అత్యంత ఘనంగా ఆవిష్కరణ జరిగింది. పుస్తకాలు చదవటం తగ్గిందన్న ఈ సమయంలో ఒక కవి రాసిన వచన కావ్యాన్ని ఒక పండుగలాగా రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగింది. పల్లె నుంచి పట్నందాకా నగరాల నుంచి రాజధాని నగరాలలో ఒకేరోజు జరిగిన ఆవిష్కరణ కార్యక్రమాలలో సామాజిక కార్యకర్తలు, రెండు తెలుగు రాష్ట్రాలలోని కవులు, రచయితలు, జడ్జీలు, న్యాయవాదులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పాలనారంగంలోని వ్యక్తులు, జర్నలిస్ట్‌లు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజధాని నుంచి వివిధ జిల్లా కేంద్రాలు, అమరావతి రాజధాని నుంచి తిరుపతి, విజయవాడ, గుంటూరు నుంచి నూజువీడు కంచికచర్ల దాకా అనేక కేంద్రాలలో "జనగణమన" ఆవిష్కరణలు వినూత్నరీతిలో జరిగాయి.

"బహుజనగణమన" కావ్యంలో జనగణన, బీసీల ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయాలకు సంబంధించిన విషయాలను తాత్విక దృష్టిలో వచన కవిత్వంలో రాయబడ్డాయని పలు కేంద్రాలలో జరిగిన ఆవిష్కరణల్లో వక్తలు పేర్కొన్నారు. 232 పేజీలలో వెలువడిన "బహుజనగణమన" సాహిత్య చరిత్రలోనే దీర్ఘకావ్యమని వక్తలు కొనియాడారు.

ఈ ఆవిష్కరణలు మహాత్మాజ్యోతిబాఫూలే, సావిత్రి ఫూలే, అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పి.శివశంకర్, మారోజు వీరన్న, గౌతు లచ్చన్న, పోతులూరి, వేమన, మొల్ల విగ్రహాల దగ్గర్నుంచి బహుజనయోధుల విగ్రహాలవద్ద ఈ పుస్తకాలను ఆవిష్కరింపచేశారు. ముఖ్యంగా చేతి పనులు చేసుకునే కులవృత్తుల వారిచేత ఈ పుస్తకావిష్కరణలు చేయించటం జరిగింది. బీసీలు సమన్యాయం కోసం చేస్తున్న ఉద్యమాల్ని, సామాజిక న్యాయాన్ని, హక్కుల్ని ఇందులో పొందుపరచటం వలన "బహుజనగణమన" పుస్తకం సామాజిక ఉద్యమ కవిత్వ గుర్తుగా తెలుగు సాహిత్యంలో నిలిచిపోతుందని పలుకేంద్రాలలో జరిగిన పుస్తకావిష్కరణలో వక్తలు పేర్కొన్నారు. "వెలివాడలు లేకుండానే వెలివేయబడ్డ వాళ్లు" అస్తిత్వాన్ని పరిరక్షించుకోవటానికి ఈ దీర్ఘకావ్యం భారతావనికి సరికొత్త ఇతిహాసంగా నిలిచిపోతుందని పలువురు వక్తలు కొనియాడారు. ఇది రేపటి బహుజనోద్యమ గీతంగా జూలూరు "బహుజనగణమన" నిలుస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు.

***ఈ దేశమంటే బహుజనమేనన్నా... "బహుజనగణమన" జూలూరు పుస్తకావిష్కరణలో బండారు దత్తాత్రేయ.***

సమాజం సమతుల్యంగా ఉండాలంటే అందరికీ సమాన హక్కులు ఉండాలన్న దార్శనిక ఆలోచనలతో "బహుజనగణమన" దీర్ఘకావ్యం వెలువడిరదని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మహాకవి గురజాడ దేశమంటే మట్టికాదోయ్ మనుషులోయ్ అన్నారని "బహుజనగణమన"కావ్యం దేశమంటే బహుజనులదని చాటుతుందని పోల్చిచెప్పారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జూలూరు గౌరీశంకర్ రచన "బహుజనగణమన" దీర్ఘకావ్యాన్ని బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం అత్యవసరమైనదని అది అమలు జరిగేటట్లు చూడాలని చెప్పారు. సామాజిక సమస్యలకు పరిష్కారం దొరకకపోతే దేశమే అల్లకల్లోలమవుతుందన్నారు. ఆర్థిక అసమానతల కంటే సామాజిక అసమానతలు అత్యంత ప్రమాదకరమన్నారు. ఓబీసీ పార్లమెంట్ కమిటీ చైర్మన్‌గా నన్ను ఎంపికచేస్తే తనకు మంత్రి పదవి కంటే ఇదే గొప్పదని ప్రధాని మోడీకి చెప్పానని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఎస్.సి, ఎస్.టి పార్లమెంటు కమిటీకి ఇచ్చిన రాజ్యాంగబద్ధమైన అధికారాలను బీసీలకు కూడా ఇవ్వాలని కోరుతూ తానిచ్చిన నివేదిక సూచనలను మోడీ 3 రోజుల్లో అంగీకరించారని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం జరిగినప్పుడే అది బీసీ రాజ్యాధికారానికి దారి అవుతుందని చెప్పారు. బీసీలు ఐకమత్యంగా నిలవటమే ఇపుడు తక్షణ అవసరమని, ఎవరిదారిన వారు పోతే ఐక్యత చీలిపోతుందన్న ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాల బీసీల ఆకాంక్షలను నెరవేస్తూ బీసీ జనగణనను ప్రధాని మోడీ చేపట్టారని, దీనివల్ల బీసీల రాజ్యాధికారానికి దారుల ఏర్పడతాయన్నారు. బీసీలలో భావజాల వ్యాప్తికోసం "బహుజనగణమన" కావ్యాన్ని పల్లెపల్లెకు, నవతరానికి అందించాలని దత్తాత్రేయ తెలియజేశారు.

ఈ పుస్తకావిష్కరణ సభకు మీడియా అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షత వహించగా రిటైర్డ్ జడ్జ జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ప్రముఖ రచయిత్రి జ్వలిత, చరిత్రకారుడు, రిటైర్డ్ ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమలి, ప్రముఖ సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ కార్యదర్శి రవికాంత్‌రెడ్డిలు ప్రసంగించారు. "బహుజనగణమన" పుస్తకం బీసీలకు భావజాల ఆయుధమని వక్తలు పేర్కొన్నారు. తరాలుగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలకు రాజ్యాధికారమే అంతిమ పరిష్కారమని ఈ కావ్యం చాటుతుందన్నారు.

## హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేక విద్యార్థిని ఆత్మహత్య

: యాదాద్రి భువనగిరి చౌటుప్పల్‌లోని బీసీ బాలికల గురుకుల హాస్టల్‌లో ఐదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మహబూబ్‌నగర్‌కు చెందిన బాలికను ఆదివారమే తలిదండ్రులు హాస్టల్‌లో చేర్పించారు. హాస్టల్‌లో ఉండటం బాలికకు ఇష్టంలేకున్నా బలవంతంగా జాయిన్ చేయించడంతో నాలుగో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కల్తీ కల్లు తాగిన భార్యాభర్తలకు అస్వస్థత

జీడిమెట్లలో కల్తీ కల్లు కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లా భోపాల్‌కు చెందిన భార్యాభర్తలు రామ్ రెడ్డి నగర్‌లోని కల్లు దుకాణంలో కల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. లచ్చిరాం, సాక్రిభాయ్ దంపతులు రెండు రోజుల క్రితం గాజుల రామారంలో నివసిస్తున్న తమ కూతురు రేఖ దగ్గరికి వచ్చారు. కల్లు అలవాటు ఉండటంతో ఆదివారం సాయంత్రం వారు కల్లు తాగారు. కాళ్లు, చేతులు లాగడం, పిచ్చిగా ప్రవర్తించడంతో వారిని కుటుంబ సభ్యులు గాంధీకి తరలించారు.


# ప్లాస్టిక్ మల్చింగ్ షీట్‌తో ఎన్నో ప్రయోజనాలు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 14(ప్రజాబలం)**వికారాబాద్ జిల్లా:వికారాబాద్/మొక్కల చుట్టూ ఉండే నేల భాగాన్ని కవర్ కప్పి ఉంచడాన్ని మాల్చింగ్ అంటారు, ప్లాస్టిక్ షీటుతో మల్చింగ్ వేయడం ప్రస్తుతం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. వాటితో రైతులకు చాలా ప్రయోజనాలు ఉంటాయని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి సత్తార్ తెలిపారు.

లాభాలు:సమగ్ర కలుపు నివారణ: సూర్యరశ్మిని నేరుగా కలుపు మొక్కలకు సోకకుండా చేయడంతో కిరణజన్య సంయోగ క్రియ జరగిక సుమారు 85 శాతం వరకు కలుపు నివారణ అవుతుంది. తద్వారా పర్యావరణ సంరక్షణ జరుగుతుంది,సమర్ధవంతమైన నీటి యాజమాన్యం మొక్క చుట్టూ భూమిలో ఉండే తేమను ఆవిరి కాకుండా నివారించడంతో వివిధ కాల పరిమితులు గల పంటలకు 30-40 శాతం వరకు నీటి ఆదా అవుతుంది. ఇంకా దీనిని బిందు సేద్య పద్ధతిలో కలిపి వాడితే అదనంగా 20 శాతం నీరు ఆదా అవుతుంది. తద్వారా పంటలకు 2-3 నీటి తడులు ఆదా అవుతాయి,నీరు పారించడం లేదా వర్షపు నీరు నేరుగా భూమిపైన పడకుండా నివారించడంతో నేల కోతను నివారించి పై పొరల్లో భూసారాన్ని కాపాడవచ్చు మల్చింగ్ షీటు వేసిన తర్వాత భూమి పైపొరల్లో నేల గుల్లబారి వేరు వ్యవస్థ బాగా వృద్ధి చెందుతుంది. దీంతో నీరు, ఎరువులు, భూమి లోపలి పొరల్లో నుంచి కూడా మొక్కలకు అధికంగా లభ్యమవుతాయి. దీంతో పంట కాలం తర్వాత నేల తయారీకి అయ్యే ఖర్చు ఆదా అవుతుంది,నేల ఉష్ణోగ్రత నియంత్రణ మొక్క చుట్టూ సూక్ష్మ వాతావరణ పరిస్థితులను కలుగజేస్తూ నేల ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. తద్వార నేల లో ఉండే సూక్ష్మజీవుల చర్య అధికమై నేల స్వభావాన్ని మెరుగు పరుస్తూ పోషక పదార్థా లు అందేలా చేస్తుంది. దీని ద్వారా భూమిలోని క్రిములు, తెగుళ్లు కలుగ జేయు శిలీంధ్రాలు నివారించబడతాయి,మల్చింగ్ షీటు పైన పడిన సూర్యరశ్మి పరావర్తనము చెంది మొక్కల లోపలి అంచు భాగాలకు తగలడంతో ఆకుల అడుగున ఉన్న రసం పీల్చే పురుగులు రాలి కింద పడిపోతాయి దీని ద్వారా వైరస్ తెగుళ్ల వ్యాప్తి తగ్గి సస్యరక్షణకు అయ్యే ఖర్చు కొంత మేర ఆదా అవుతుందిఎరువులు, క్రిమిసంహారక మందులు మల్చింగ్ పద్ధతిలో వేటీ మొత్తం కలుపు కాకుండా పంటకు మాత్రమే చేరు తుంది. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల మోతాదు సమపాళ్ల లో డ్రిప్పు ద్వారా పంపి మేలైన దిగు బడులు సాధించ వచ్చు. నేలలో వేసిన ఎరువులు భూమి లోపలి పొరల్లోకి వెళ్ల కుండా నివారించడం తో కలుపు నివారణ జరిగి అటు ఎరువులు, ఇటు క్రిమిసంహారక మందుల ఖర్చు తగ్గి ఆదా అవుతుంది,నాణ్యమైన అధిక దిగుబడులు పంట కాలం అనుకూల సూక్ష్మ వాటీతావరణ పరిస్థితులు కలగడంతో పంట ఏపుగా పెరిగి మంచి నాణ్య తతో కూడిన అధిక దిగుబడులు (20-50 శాతం) పొందవచ్చు ఈ సంవత్సరం 1300 ఎకరాల వరకు మల్చింగ్ వేసిన రైతులకు రాయితీ అందించవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి సత్తార్ తెలిపారు. అర్హులైన రైతులు తమ భూమి పాస్ బుక్, ఆధార్ మరియు బ్యాంక్ ఖాతా తో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు..

# ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు.



14/07/2025, 10:28 :: MEMO DOWNLOAD::::

TELANGANA BOARD OF INTERMEDIATE EDUCATION, HYDERABAD

Intermediate Public Examination, MARCH-2025, First Year (General)

Memorandum of Marks

REGD NUMBER : 2558112740
NAME : POOJA SINGH
FATHER'S NAME : MANOJ SINGH
MOTHER'S NAME : GUDIYA SINGH
DIST/COLLEGE CODE : 58/ 58515 CAT : 1 COM : 10
GENDER : FEMALE MEDIUM ENGLISH PH CODE : -
(BID: G255817523)

| YEAR | SUBJECT | PART-I ENGLISH THEORY | PART-I ENGLISH PRACTICAL | PART-II SANSKRIT | PART-III MATHEMATICS A | PART-III MATHEMATICS B | PART-III PHYSICS | PART-III CHEMISTRY |
|---|---|---|---|---|---|---|---|---|
| 1st YEAR | Max Marks | 80 | 20 | 100 | 75 | 75 | 60 | 60 |
| | Marks Secured | 74 P | 20 P | 94 P | 63 P | 70 P | 60 P | 58 P |

GRAND TOTAL: 439 GRAND TOTAL : (in words) *FOUR**THREE***NINE*

Env.Edn.Exam: Qualified

RESULT: A GRADE DATE: 22-04-2025

NOTE:
A GRADE >=75%
B GRADE >=60% AND <75%
C GRADE >=50% AND <60%
D GRADE >=35% AND <50%
(Eligibility rules overleaf)

CONTROLLER OF EXAMINATIONS

NOTE: This is computer generated memorandum of marks



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 14 జూలై 2025**వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత సంవత్సరం గవర్నమెంట్ పాఠశాలలో పదవ తరగతి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత అయిన కొంతమంది విద్యార్థుల చదువు ముందుకు కొన సాగించడానికి గాను మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనీ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంకు సంబంధించిన ఫీస్ కట్టడం జరిగినదని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు, కోశాధికారి దిలీప్ కక్కడ్ తెలియ చేస్తూ అందులో భాగంగా ప్రస్తుత తరుణంలో విద్యార్థిని పూజాసింగ్ పట్టుదల శ్రమతో చదువు కొనసాగించి 470 మార్కులకు గాను 439 సాధించడం వలన ట్రస్టు సభ్యులు పూజాసింగ్ ను అభినందిస్తూ, శుభాకాంక్షలతో కూడిన ఆశీర్వాదములు తెలుపుతూ రెండవ సంవత్సరంనకు సంబంధించిన కాలేజ్ ఫీస్ యాజమాన్యానికి కట్టడం జరిగినదని తెలియ జేసినారు.

# సింగూరు జలాల కోసం ఎదురుచూస్తున్న రైతులు

## సింగూరు ఎడమ కాలువ ద్వారా పంట సాగుకు నీరు వదలాలి

## మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కోరిన ఆందోల్ నియోజకవర్గం రైతులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జులై 14 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూర్ ప్రాజెక్టుకు ఎగువ భాగంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రాజెక్టులోకి స్వల్ప వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు, ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం
29.917, టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టునీటి నిలువ ఈరోజు సోమవారం ఉదయం వరకు 18.500, టీఎంసీలుగా ఉందని తెలిపారు , అయితే గత కొద్ది రోజులుగా సింగూరు ఎడమ కాలువ ద్వారా పంటలకు నీటిని వదులుతారని, వివిధ పత్రికలలో కథనాలు రావడంతో, రైతన్నల కళ్ళలో ఆశలు చిగురించాయి, పత్రికలలో వార్తలు వచ్చి రోజులు గడుస్తున్న నీరు విడుదల చేయకపోవడంతో, రైతులు ఇటు వర్షాలు పడక, అటు కాలువ ద్వారా నీరు విడుదల చేయకపోవడంతో రైతులు నిరాశకు గురయ్యారు, ప్రాజెక్టు ఎడమ కాలువకు సిసి రోడ్ల పనుల నిమిత్తం గత రెండు పంటలకు నీరు విడుదల చేయకపోగా, కాలువకు సిసి నిర్మాణం పనులు మొదలు పెట్టి, 8 నెలలు గడుస్తున్నా, కాల్వపనులు పూర్తి కాకపోవడం విడ్డూరంగ ఉందని రైతులు వాపోతున్నారు, ఇప్పటికైనా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రత్యేక చొరవ తీసుకొని సింగూరు ఎడమ కాలువ ద్వారా పంటలకు సింగూరు జలాలను విడుదల చేయాలని, రైతులు మంత్రిని అధికారులను కోరుతున్నారు...

# ప్రజావాణిలో ప్రజల నమ్మకానికి న్యాయం చేయాలి

## కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూలై 14:**ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (96) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు అద్దం పట్టేలా బోనాలు..సత్యం శ్రీరంగం

## ఉజ్జయిని అమ్మవారి కటాక్షంతోనే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది..



**కూకట్పల్లి (ప్రజబలం) జులై :14**బోనాల ఉత్సవాలు పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని, బోనాల పండుగను నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాల్లని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్ సుధాం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అరుణ్ గౌడ్, బాల, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం బోనాల పండుగ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 14 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : ఆషాడ మాసం పురస్కరించుకొని పుల్కల్ మండల కేంద్రంలో, ఊరి పొలిమేరలో ఉన్న పోచమ్మ తల్లికి, పుల్కల్, గ్రామ ప్రజలు, భక్తిశ్రద్ధలతో డప్పు వాయిద్యాలతో, పోతురాజుల విన్యాసాలతో, భారీ ఎత్తున బాణసంచాలు కాలుస్తూ, గ్రామ ప్రజలు భారీ ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు, ఈ ఉత్సవాల్లో గ్రామంలోని అన్ని మాతలావారు కులమత భేదాలు లేకుండా, అన్ని వర్గాల ప్రజలు మహిళలు పురుషులు, కలిసి భారీ ఎత్తున బోనాలను అమ్మవారి దేవాలయం వరకు నడుచుకుంటూ వెళ్లి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి, అన్నదాతలు పచ్చని పంటలతో కళకళలాడాలని వారు అమ్మవారిని వేడుకున్నారు, పూజల అనంతరం గ్రామస్తులందరూ కలిసి పలు రకాల పాటలు పాడుకుంటూ, ఇంటికి చేరారు, ఈ పండుగ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పుల్కల్ పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు, దీంతో పోచమ్మ బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు......



## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా సంపత్ రావు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ,జూలై 14 (ప్రజాబలం ప్రతినిధి)**హైదరాబాద్ ఒలింపిక్ భవనంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం ఈసి జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా సంపత్ రావు , ఈసీ మెంబర్ గా మల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, టెక్నికల్ మెంబర్ గా బుర్రా మల్లేష్ గౌడ్, ఎన్నుకున్నారు. కబడ్డీ అసోసియేషన్ మెంబర్ గా ఆ నలుగురిని ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఎన్నికైన వారికి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ , ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ , సిరిసిల్ల కబడ్డీ అసోసియేషన్ ,సీనియర్ క్రీడాకారులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా పార్టీ స్థంస్థగత పునఃనిర్మాణం పై తుది కసరత్తు

**గ్రామ శాఖ , మండల శాఖ ,జిల్లా కార్యవర్గం అనుబంధ సంఘాల నియామకంపై విడివిడిగా సమావేశాలు**

**మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టుల భర్తీ త్వరితగతిన పూర్తి చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలి**

**ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గాల వారి ముఖ్య నేతల సమీక్షా సమావేశంలో పీసీసీ మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**







**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై గాంధీ భవన్ లో పీసీసీ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్ కీలక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిద్దిపేట,సంగారెడ్డి ,మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, పార్లమెంట్ ఇంచార్జి లు ,నియోజకవర్గ ఇంచార్జీలు, జనరల్ సెక్రెటరీలు , అబ్జర్వర్లతో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నేతలు ,మండల అధ్యక్షుల రేసులో ఉన్న ఆశావహులు ,జిల్లా కార్యవర్గం ఆశావహులు , అనుబంధ సంఘాల ఆశావాహులతో మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. పార్టీలో కష్టపడిన వారికే పదవులు వస్తాయని తెలిపారు. ముందు నుండి పార్టీలో యాక్టివ్ గా ఉన్న వారికి మండల అధ్యక్షుల రేసులో అవకాశాలు వస్తాయని తెలిపారు.

ఎఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఈనెల 15 లోపు సంస్థాగత నిర్మాణం పూర్తి చేసేలా తుది కసరత్తు నిర్వహించారు.అందులో బాగంగా గ్రామ శాఖ అధ్యక్షుల నుండి వార్డు ,బ్లాక్ అధ్యక్షులు ,మండల శాఖ అధ్యక్షులు ,జిల్లా కార్యవర్గం,అనుబంధ సంఘాల నియామకం పూర్తి చేసేలా ముఖ్య నేతలతో దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇంచార్జీలు ఇచ్చిన షార్ట్ లిస్ట్ పై కసరత్తు పూర్తి చేసి పీసీసీ , ఎఐసిసి ఇంచార్జి లకు పంపించనున్నారు.

మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పోస్టులు త్వరలోనే పూర్తి అయ్యేలా కసరత్తు జరుగుతుందని పార్టీ కోసం పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయని వెల్లడించారు. నామినేటెడ్ పోస్టుల్లో బాగంగా చాలా మండలాల్లో మార్కెట్ కమిటీ లు ,పట్టణ అభివృద్ధి కమిటీ లు ,దేవాలయ కమిటీ లు ,తదితర పెండింగ్లో ఉన్న వాటిపై ఈ నెలాఖరు లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ప్రతి గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా నేతలు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకున్న నిర్ణయం బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిందని దీని ద్వారా కొత్త నాయకత్వానికి కూడా అవకాశాలు వస్తాయని వెల్లడించారు.

సర్పంచ్, ఎంపీటీసీ , జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల కోసం ఇప్పటి నుండే పని చేయాలని ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం ,అభివృద్ధి ముందుకు పోతుందని రైతులకు 2 లక్షల రైతు రుణమాఫీ ,రైతు భరోసా , సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్ల కి 500 బోనస్ , కొత్త రేషన్ కార్డులు పంపిణీ ,60 వేల ఉద్యోగాలు భర్తీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ 5-10 లక్షలకు పెంపు ,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పథకాలు ఇలా ఎన్నో పథకాలు తీసుకొచ్చిందని వీటికి గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. కింది స్థాయిలో నేతలు ప్రభుత్వం, పార్టీ సమన్వయం చేసుకొని పని చేస్తేనే పార్టీ బలోపేతం అవుతుందని దిశా నిర్దేశం చేశారు.

సమీక్షా సమావేశం లో మూడు జిల్లా డిసిసి అధ్యక్షులు , తుంకుంట నర్సారెడ్ , ఆంజనేయులు గౌడ్,పార్లమెంట్ ఇంచార్జి ఉపాధ్యక్షులు బండి రమేష్ , నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ ,జనరల్ సెక్రెటరీలు జగదీశ్వర్ గౌడ్ , ధరా సింగ్ , ఉప్పల్ శ్రీనివాస్ గుప్త,నందిమల్ల యాదయ్య, చనగాని దయాకర్ ,అసదుద్దీన్ , అబ్జర్వర్లు మెట్టు సాయి కుమార్ ,పవన్ మల్లాది తదితరులు పాల్గొన్నారు..

## వనమహోత్సవాన్ని మహోద్యమంగా చేపట్టాలి

## మంత్రి శ్రీధర్ బాబు

**పచ్చదనం కోసం మరో పోరాటం ఈసారి ఆయుధాలకి బదులుగా మొక్కలతో:**

**మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి**

**మాజీ సైనికులు మరియు ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 14:**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మాజీ సైనికులు మరియు ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవం పోస్టర్ ను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా కలిసి రావాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు ఒకటి నుండి 15 వరకు గ్రేటర్ హైదరాబాద్ 150 డివిజన్ లలో 50వేల మంది మాజీ సైనికులు పాల్గొని 79 వేల మొక్కలు నాటుతున్నట్లు మాజీ సైనికుల తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి తెలిపారు. వన మహోత్సవంలో భాగస్వాములైతున్న మాజీ సైనికులను మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా అభినందించారు.

## భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేత్తనం ఇప్పించిన.. గ్రహీత రవి



**కూకట్పల్లి (ప్రజబలం) జులై 14:** గచ్చిబౌలి ఏరియా ఇంద్ర నగర్ లో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికులు, బిల్డింగ్ మేస్త్రి సురేష్ దగ్గర కార్మికులు సత్తి, బోలు, చోటు, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి భవన నిర్మాణ పనులు చేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల భవన నిర్మాణం మేస్త్రి సురేష్ ఆ ముగ్గురు కార్మికులకు ఈ సంవత్సరం మార్చ్ నెల రావలసిన వేతనం మొత్తం (ఒక లక్ష డేబై) వేలు 1,70,000 రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు భవన నిర్మాణ మేస్త్రి సురేష్ ని ఎన్నిసార్లు అడిగినా ఈ ముగ్గురి కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వాళ్లను ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ పట్టించుకోక పోవడంతో, అడిగి విసుగు చెందిన కార్మికులు సత్తి, బోలు, చోటు, ఆ ముగ్గురు కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి భవన నిర్మాణ కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి భవన నిర్మాణ మేస్త్రి సురేష్ దగ్గరికి బయలుదేరి మేస్త్రి సురేష్ తో పలుమార్లు చర్చించి కార్మికులకు రావలసిన వేత్తనం మార్చ్ నెల (ఒక్కలక్ష డెబ్బై) వేల 1,70,000 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన.. ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజాబలం)జులై 14 :** శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులను యం.ఎల్. ఎ మాధవరం కృష్ణారావు అభినందించారు. సర్దార్ పటేల్ నగర్ శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల లో చదువుతున్న పలువురు విద్యార్థులు అంతరిక్ష వైజ్ఞానిక యాత్ర( నాసా యు ఎస్ ఎ) ను విజయవంతంగా పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన సందర్భంగా యం.ఎల్. ఎ మాధవరం కృష్ణారావు ని కలిసి విద్యార్థులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు విద్యార్థులు సాయి లహరిక, శ్యామ్ స్వరూప్ లను సత్కరించారు.అనంతరం యం.ఎల్. ఎ మాట్లాడుతూ అంతరిక్ష వైజ్ఞానిక యాత్ర గురించి మాట్లాడుతూ పిల్లలలో విజ్ఞానపరంగా అభివృద్ధి సాధించడానికి ఇది ఒక చక్కని అవకాశం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించి పంపినందుకు తల్లిదండ్రులను,నాసా ఇంచార్జీ నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి , సుభాషిణి , ఎ జి ఎం శివరామకృష్ణ, ఆర్ ఐ పద్మజ, కో ఆర్డినేటర్స్ మురళీకృష్ణ ,వేంకటశివ ,డీన్ మరియు ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 75 ఫిర్యాదులు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూలై 14 :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 25, ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతర శాఖలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు అందాయి.



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నాగర్ కర్నూల్ లోక్ సభ సభ్యులు, టిపిసిసి క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క. మల్లు రవిగారి ఇంటికి ప్రత్యేకంగా వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి. ఈ సందర్భంగా మల్లు రవిగారికి దేవుడు ఆయు, ఆరోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదించాలని, ప్రజాసేవలో సుదీర్ఘకాలం కొనసాగాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గారిని కలిసి కుటుంబ సమేతంగా కలిసి తన కూతురు వివాహానికి రావాలని ఆహ్వానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి..



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** తన పుట్టినరోజు సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ మల్లు రవి. ఈ సందర్భంగా మల్లు రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం.

# పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

**సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం**

**త్వరలో తెలంగాణ పోషకాహార ప్రణాళిక**

**భాగస్వామ్య పక్షాల రాష్ట్రస్థాయి సమావేశంలో స్పష్టం చేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైదరాబాద్, జూలై 14 :పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్ లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలపునిచ్చారు. సమిష్టి కృషిలోనే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ - 2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్వాడీ సేవలను మరింత మెరుగుపరుస్తామన్నారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలోని టూరిజం ప్లాజా వేదికగా సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పోషకారంపై పనిచేస్తున్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (NIN), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టిఆర్ఐ (మైసూర్), ఎయిమ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభారతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోషకాహారం అందించడంలో లైన్ డిపార్ట్ మెంట్లుగా వ్యవహరిస్తున్న పలు సంక్షేమ శాఖలు, సివిల్ సప్లైస్, విద్యా శాఖ, టీజీ ఫుడ్స్, సెర్ప్, ఐ అండ్ పీఆర్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ విలువైన అభిప్రాయలు తెలియ చేశారు. వారి అభిప్రాయలను, అనుభవాలను, ఆలోచనలను ఆసక్తిగా విన్న మంత్రి సీతక్క వారి సూచనలతో "తెలంగాణ పోషకాహార ప్రణాళిక" రూపొందిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలను, అనుభవాల ఆదారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి, అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల సేవల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడీల్లో ఎన్నో పోషకాలున్న కోడిగుడ్డు సరఫరాను నిలపి వేయగా..తెలంగాణలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలకు పోషకాహారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల సలహ మేరకు అన్ని వయసుల వారికి పౌష్టికాహరం అందించే అంశం పరిశీలనలో ఉందన్నారు. అన్ని రంగాల్లో ముందజలో ఉన్న తెలంగాణలో పోషకార లోపంతో పిల్లలు భాదపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహాయక బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. అంగన్వాడీలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచేలా సేవల నాణ్యత పెంచుతున్నామని చెప్పారు. అమ్మ ఒడి నుంచి చిన్నారులు అంగన్వాడి బడి లో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. అంగన్వాడీల్లో ఆహారంతో పాటు అక్షరం, ఆరోగ్యం లభిస్తుందని పేరెంట్స్ కు తెలియ జెప్పాలని సూచించారు.

ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. నాక్, జెన్ ఎన్ టీ యూ వంటి సంస్థలు మోడల్స్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహరం అందించేలా మొబైల్ అంగన్వాడీలు నిర్వహిస్తామన్నారు. వారానికి కనీసం రెండు సార్లు అయా ప్రాంతాల్లో పోషకాహారన్ని అందిస్తామని తెలిపారు. ఇక అంగన్వాడీ కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తిని తెలిపిన నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి ఆరోగ్యవంతమైన చిన్నారులే కీలకమన్నారు. అందుకే అంగన్వాడి కేంద్రాల సేవలపై పూర్తి దృష్టి సారించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. అంగన్వాడి సిబ్బంది స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తే ఫలితాలు మెరుగ్గా వస్తాయని పేర్కొన్నారు.

పోషన్ వాటికలో భాగంగా సీడ్స్ కిట్ ఆవిష్కరణ మంత్రి సీతక్క ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూరగాయల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. మొదటి విడతలో 4,500 అంగన్వాడి కేంద్రాలకు ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వీటిలో పాలకూర, తోటకూర, మెంతికూర, టమాట, వంకాయ, బెండకాయ విత్తనాలు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో వీటిని పెంచి లబ్దిదారులకు వండి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అంగన్ వాడీ సేవల బలోపేతం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క తో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జీ. సృజన, తెలంగాణ ఫుడ్ ఎంపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ డీ ఎస్ జగన్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.

## జి ఎచ్ ఎమ్ సి సర్కిల్ 14 డీ ఎమ్ సి శ్రీమతి. ఉమా ప్రకాష్ ని మర్యాదకపూర్వకంగా కలిసిన బద్దం సతీష్ గౌడ్




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ జి ఎచ్ ఎమ్ సి సర్కిల్ 14 డీ ఎమ్ సి గా నియామకమైన శ్రీమతి. ఉమా ప్రకాష్ ని మర్యాదకపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి నియోజకవర్గం లోని సమస్యల పైన వినతిపత్రం సమర్పించడం జరిగింది. గంఫౌంద్రి డివిజన్ లోని విక్టరీ ప్లే గ్రౌండ్ ముందు మరియు రంగమహల్ రోడ్ నుండి ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ వైపు వున్న ఫుత్ పాత్ ల పైన టెంపోరరీ వ్యాపారలకు అనుమతులు ఇవొద్దు అని ఇపుడు వున్న వాటిని తొలగించాలని కోరుతూ, ఈసమియా బజార్ లో మంజూరు అయిన రోడ్ లను వెంటనే వేయాలని రాబోవు వినాయకచవతి పండగ ముందే చేయాలనీ కోరడమైనది ఈ కార్యక్రమంలో బద్దం సతీష్ గౌడ్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తెలుపుతూ చేతనే యూత్ కాంగ్రెస్ నాయకులు, కామలుద్దీన్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు.



**వికారాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుండి ప్రజావాణి లో 126 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరు సమయ పాలన పాటించాలని,తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయి లో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

ప్రజావాణిలో 126 దరఖాస్తులు రాగా అందులో కలెక్టరేట్ సెక్షన్లలకు , రెవిన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ఆర్ డి ఓ వా సుచంద్ర , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com